నీట్ పీజీ సెట్-2024 ఫలితాల్లో చౌటుప్పల్ వాసికి జాతీయ స్థాయిలో 123వ ర్యాంకు 3

నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

వైన్ షాపులను తలపిస్తున్న బెల్ట్ షాపులు
• వైన్ షాపులో దొరకని బ్రాండ్ బెల్ట్ షాపుల్లో లభ్యం
• అక్రమ బెల్ట్ షాపులపై చర్యలేవి 4

సూర్యాపేట | గురువారం | 12-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 199 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## ఈ ఏడాదిలోగా మరో

# 35వేల ఉద్యోగాల భర్తీ

- పటిష్టంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు..అవినీతి భరతం పట్టాల్సిందే
- నేరస్థులకు పోలీసులంటే వణుకు పుట్టాలి
- మూసీ ఆక్రమణలు సమూలంగా తొలగిస్తాం
- పేదలకు మరోచోట డబుల్ ఇళ్లు ఇస్తాం
- చెరువుల ఆక్రమణదారులను జైలుకు పంపిస్తాం
- హైడ్రాపై విమర్శలను సహించేది లేదు
- ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌లో సిఎం రేవంత్ ఉద్ఘాటన



హైదరాబాద్,సెప్టెంబర్11(నిజం చెపుతాం

ప్రభుత్వ ఉద్యోగాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది పూర్తి అయ్యేలోపు మరో 35 వేల ఉద్యోగాలు ఇవ్వాలని ప్రజాపాలన ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు నెలల్లోనే 30వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. బుధవారం తెలంగాణ అకాడమీలో ఎస్సైల పాసింగ్ అవుడ్ పరేడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ... శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఐలకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. ఈ సన్నివేశం మీతో పాటు నాకు కూడా మధుర జ్ఞాపకం అని అన్నారు.

హైడ్రా పనితీరు భవిష్యత్ కార్యచరణపై ముఖ్యమంత్రి సంచలన కామెంట్స్ చేశారు. ఆక్రమణదారులను అవసరమైతే జైలుకు పంపించేందుకు కూడా వెనుకాడబోమన్నారు. ముందుగానే మేల్కొంటే మాత్రం మంచిదని సూచించారు. హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ అకాడమీలో పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హైడ్రాపై కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల వల్లే వరదలు వస్తున్నాయని తెలిపారు. వరదలతో పేదల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయని అందుకే ప్రక్షాళన చేపట్టినట్టు తెలిపారు. చెరబట్టిన వారి నుంచి హైడ్రాతో చెరువులను విడిపిస్తున్నామన్నారు. అవసరమైతే ఆక్రమణదారులను జైలుకు పంపేందుకూ వెనకాడబోమన్నారు. ఆక్రమించుకున్న చెరువులను స్వచ్ఛందంగా వదులుకోవాలని ఆక్రమణదారులకు ఆఫర్ ఇచ్చారు. లేకపోతే చెరువులలోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి తీరుతామని హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను నిరభ్యంతరంగా కూల్చేస్తామన్న రేవంత్... ఆక్రమణలు తొలగించి మూసీని ప్రక్షాళన చేస్తామ న్నారు. మూసీ నాలాల్లో ఉన్న శాశ్వత నివాసదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు అందిస్తామనిహామీ ఇచ్చారు. నివాసితులైన 11వేల మందిలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని భరోసా కల్పించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలను రెగ్యులరైజ్ చేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇకపోతే తెలంగాణ సాధించుకున్న తరువాత విద్యార్థుల్లో, ఉద్యమకారుల్లో , ప్రజల్లో ఎంతో అసంతృప్తిగా ఉందని.. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు తరువాత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కొత్తగా నియమించి ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామన్నారు. తెలంగాణలో అవలక్షణాలతో డ్రగ్స్ బానిసలయ్యారన్నారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. పోలీస్ ఉంటే ఉద్యోగం కాదు.. ఇది ఎమోషన్ , బాగోద్వేగం.. డ్రగ్స్ , గంజాయి, సైబర్ క్రైమ్‌పై మీరు బలంగా పని చేస్తారని మీ పై పూర్తి విశ్వాసం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణాలో పెట్టుబడులు తీసుకురావడంతో పాటు ప్రజల కుల వృత్తులను ఆదుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. దేశ చరిత్రలోనే 18 వేల కోట్లు రూపాయలు కడుపు కట్టుకొని రైతుల అకౌంట ్లలో జమ చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



## వరద బాధితులందరినీ ఆదుకుంటాం

- 17లోగా అందరికీ పరిహారం అందచేస్తాం
- ఒకకో కుటుంబానికి పదివేల పరిహారం అందిస్తాం
- పంట నష్టం కింద హెక్టార్‌కు 25వేల అందచేస్తాం
- వరద ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు

కాకినాడ,సెప్టెంబర్11(నిజం చెపుతాం

వరదల వల్ల దెబ్బతిన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని, ఈ నెల 17వ తేదీలోపు బాధితులకు పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం చేస్తామని, బట్టలు కూడా ఇస్తామని ప్రకటించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో హెక్టార్‌కు రూ.25 వేలు నష్ట పరిహారం ఇస్తామన్నారు. నష్టపోయిన వారికి ప్రభుత్వం కొత్త ఇల్లు కట్టి ఇస్తుందన్నారు. కాకినాడ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం సచివాలయం దగ్గర గ్రామస్థులతో సీఎం మాట్లాడారు. ఏలేరు వరద ముంపు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏలేరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలు చేస్తున్నారని.. వరద బాధితులను ఎంత వరకు ఆదుకోగలమో అంతవరకు ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ఏలేరుకి 47 వేలు క్యూసెక్కుల నీళ్లు ఒక్క సారిగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ఇబ్బందులు వచ్చాయని, ఇచ్చిన డబ్బులు ఖర్చు పెట్టలేదని సీఎం మండిపడ్డారు. ఏలేరు కాలువ ఆధునికీకరణ బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆయన హామీ ఇచ్చారు. 65 వేలు హెక్టార్లలో పంట నష్టం జరిగిందని ముఖ్యమంత్రి వెల్లడించారు.పనికిమాలిన వ్యక్తి రాష్ట్రంలో ప్రతి పక్షంలో ఉన్నాడని ఆయన విమర్శించారు. శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు రెండు సీట్లు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ప్రకాశం బ్యారేజ్‌ను కూల్చడానికి ప్రయత్నం చేశాడని, రెండున్నర లక్షల కుటుంబాలకు అన్యాయము చేశారంటూ ఆరోపించారు. ఇబ్బందులు ఉంటే చెప్పాలని కరెక్ట్ చేసుకుంటామని ప్రజలకు సూచించారు. త్వరలో ఒక యాప్ వస్తుంది.. మీ ఇబ్బందులు ఉంటే మాకు చెప్పండి అంటూ తెలిపారు.

## మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్రం అనుమతులు



- జిల్లాకో మెడికల్ కాలేజీ సాకారం అయినట్లే
- వైద్య విద్య కోసం కెసిఆర్ ప్రత్యేక కృషి
- మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్11నిజం చెపుతాం

మరో 4 మెడికల్ కాలేజీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు లభించడం సంతోషించదగ్గ విషయమని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు అన్నారు. యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ సహా గత నెలలో మెడికల్ కాలేజీల అనుమతి పొందిన ములుగు, నర్సంపేట, గద్వాల్, నారాయణపేట్ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తాజా అనుమతులతో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజి ఏర్పాటు చేయాలన్న కేసీఆర్ కల సాకారమైందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మకమైన పురోగతి అని అన్నారు. అరవై ఏళ్లలో సాధ్యం కాని అద్భుతాలను దశాబ్ద కాలంలోనే ఆవిష్కరించిందని పేర్కొన్నారు. తెలంగాణ పిల్లలు వైద్య విద్య కోసమని లక్షలు ఖర్చు చేసి.. చైనా, ఉక్రెయిన్, రష్యా, ఫిలిప్పీన్ వంటి దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని హరీశ్‌రావు తెలిపారు. విద్యార్థులు మాతృ భూమికి, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ అవస్థలు పడాల్సిన అవసరం లేదన్నారు. ' ఒకవైపు ఎంబీబీఎస్ చదవాలనే ఆశ, మరోవైపు అర్థం కాని భాష, దేశం కాని దేశంలో గోస. ఇదంతా ఒకనాడు. కొత్తగా వచ్చిన మెడికల్ కాలేజీలు, లోకల్ రిజర్వేషన్ వల్ల డాక్టర్ చదువాలనుకునే తెలంగాణ విద్యార్థులకు అవకాశాలు పెరిగాయి.' అని హరీశ్‌రావు అన్నారు. ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని.. దేశంలోనే రికార్డు నెలకొల్పిందని హరీశ్‌రావు తెలిపారు. ఈ ఏడాదికి సంబంధించి మొత్తం 8 మెడికల్ కాలేజీల ఏర్పాటు కోసం గత కేసీఆర్ ప్రభుత్వం నిధులు, భూ కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల 8 కాలేజీలకు గాను కేవలం నాలుగు మెడికల్ కాలేజీలకు మాత్రమే గత నెల ఎన్ఎంసీ నుంచి అనుమతులు లభించాయని చెప్పారు. నిబంధనల ప్రకారం మౌలిక వసతుల ఏర్పాటు, బోధనా సిబ్బంది నియామకంలో ప్రభుత్వం విఫలమైందని ఎన్ఎంసీ అనుమతులు నిరాకరించిందని హరీశ్‌రావు తెలిపారు. జరిగిన తప్పును ఆలస్యంగా గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్ఎంసీ నిబంధనల మేరకు అన్ని మౌలిక వసతులు, బోధన సిబ్బందిని సమకూర్చు కుంటామని అనుమతి కోరుతూ కేంద్రానికి అప్పీల్ చేసిందన్నారు. దీన్ని పరిశీలించిన కేంద్రం అప్పీల్ అంగీకరించి, 4 మెడికల్ కాలేజీలకు అనుమతులు ఇవ్వాలని ఎన్ఎంసీకి మార్గనిర్దేశర చేసిందని తెలిపారు.

## కెసిఆర్ అవినీతిపై కాంగ్రెస్ మౌనం



- బిజెపి అధికారంలో ఉంటే అంకుశం దింపేది
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు

రంగారెడ్డి,సెప్టెంబర్11నిజం చెపుతాం

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటోందని సిఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేయడం సీఎం రేవంత్ రెడ్డికి సాధ్యం కావడం లేదన్నారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని వచ్చారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే కేసీఆర్ అంతు చూసేటోళ్లమని అన్నారు. అంకుశం సినిమాలో రాంరెడ్డికి పట్టిన గతే కేసీఆర్ కుటుంబానికి పట్టేదన్నారు. కేసీఆరే దశమ గ్రహం... నవగ్రహాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వరదలతో జనం అల్లాడుతుంటే కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజలు కేసీఆర్‌కు 'నో ఎంట్రీ బోర్డు' పెట్టేశారని... ఇగ రీ ఎంట్రీ కలే అంటూ విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకే హైడ్రా పేరుతో 'హైడ్రామా' లాడుతున్నరని మండిపడ్డారు. దేశ ప్రజలారా... కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగండని అంటూ పిలుపునిచ్చారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేసిన డివిజన్ కార్యకర్తలను తాను సన్మానిస్తానని... ఈసారి జీహెచ్ఎంసీ మేయర్ బీజేపీదే అంటూ ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కలిసి పోటీ చేయడం తథ్యమన్నారు. లౌకికవాదులారా.... జైనూర్ ఘటనపై నోరెందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. హిందూ పండుగలపై ఆంక్షలు పెడుతుంటే ఎందుకు స్పందించరని అడిగారు. జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించని వాళ్లు తన దృష్టిలో భారతీయులే కాదన్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా కేంద్రమంత్రి విరుచుకుపడ్డారు. రాహుల్.... క్విట్ ఇండియా అంటూ వ్యాఖ్యలు చేశారు. విదేశాలకు వెళ్లి భారత ఎన్నికల వ్యవస్థను విమర్శిస్తావా? అంటూ మండిపడ్డారు. రిజర్వేషన్లపై నోటికొచ్చినట్లు మాట్లాడతావా అంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 17న తెలంగాణ విమోచన దినోత్సవం

- ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహణ• ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,సెప్టెంబర్11(నిజం చెపుతాం

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది. నిజాం రాజు కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17వ తేదీన విమోచనం కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించేవారు. ఒక్కో ప్రభుత్వ హయాంలో ఒక్కో పేరుతో నిర్వహించేవారు.

## సిఎం రేవంత్‌తో ఎపి డిప్యూటి సిఎం భేటీ

**వరదబాధితుల కోసం కోటి చెక్కు అందచేత**

హైదరాబాద్,సెప్టెంబర్11నిజం చెపుతాం

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. బుధవారం నాడు హైదరాబాద్ వచ్చిన ఆయన.. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎంను కలిశారు. తెలంగాణ భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన వారికి అండగా నిలుస్తూ పవన్ కల్యాణ్ రూ. కోటి విరాళం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కోటి రూపాయల విరాళాన్ని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. ఇందుకు సంబంధించిన చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. పవన్ కల్యాణ్, రేవంత్ రెడ్డి వెంట పలువురు కాంగ్రెస్, జనసేన నేతలు పాల్గొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెలంగాణలో మున్నేరు వాగు.. ఏపీలో బుడమేరు పొంగి పొర్లాయి. మహోగ్రరూపం దాల్చిన మున్నేరు ఖమ్మంను ముంచెత్తగా.. బుడమేరు విజయవాడను ముంచేసింది.



## బెజుగం రాధమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బీర్ల శంకర్



రాజాపేట,సెప్టెంబర్ 11(నిజంచెపుతాం)రాజాపేట మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్, సోదరులు నాగభూషణం, బెజుగం శ్రీనివాసులు మాతృమూర్తి బెజుగం రాధమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం తాజా మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బీర్ల ఫౌండేషన్ కోఆర్డినేటర్ బీర్ల శంకర్ పరామర్శించారు.రాధమ్మ చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గౌటే లక్ష్మణ్,చింతపండు శ్రీనివాస్,మాజీ సర్పంచి అంకతి బాలయ్య, పాముకుంట కాంగ్రెస్ నాయకులు రంగ నరేష్ తదితరులు ఉన్నారు.

## గనేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సాయి నగర్ గణేష్ మండపం వద్ద అన్నదానం



ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్,సెప్టెంబర్ 11(నిజంచెబుతాం):

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి రోడ్ లో ఉన్న శ్రీ సాయి నగర్ కాలనీవాసులు తమ కాలనీలో వినాయక చవితి సందర్భంగా వినాయకుని ప్రతిష్టించారు.బుధవారం వినాయకుని వద్ద భక్తులు ఘనంగా పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వచ్చి అన్న ప్రసాదము భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్నదానం మహా గొప్పదని,అన్నదానం నా చేతుల మీద జరగడం తనకెంతో సంతోషం కలిగిందన్నారు.అలాగే శ్రీ సాయి నగర్ భక్తులని అభినందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి నగర్ భక్తులు చింతకింది లక్ష్మయ్య గౌడ్,జయమ్మ, చింతకింది శ్రీనివాస్ గౌడ్,మమత మరియు అన్నదాన ప్రభు అనంతరం నరసింహ- అనసూయ మరియు బాలగోని మల్లేష్ గౌడ్-వరలక్ష్మి,చిలువేరు సత్యనారాయణ- వాణి,ఏర్పుల అరుణ్ కుమార్-వెన్నెల,వేణు యాదవ్-లక్ష్మీ ప్రసన్న బొంగు ప్రవీణ్-పద్మిణి, కృష్ణ,హరికృష్ణ-లావణ్య, నిలిగొండ రఘు- ఉమ,కొండూరు రాజు-రమ్య,అరిగే లింగస్వామి-వాణిశ్రీ, చిలువేరు సైదులు- సరిత,భావనల వెంకటేష్-కవిత,రిటైర్డ్ డిఐజి అనంత శర్మ వీర రాజు-శ్రీవాణి,రోడ్డ శ్రీనాథ్,సూరి,వినయ్ శ్రీ, కార్తీక్,సంధ్య,బాల అంజయ్య-వసంత,ఎర్ర లింగస్వామి-పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## చలో హైద్రాబాద్ ధర్నాను విజయవంతం చేయండి




ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్

ఆలేరు సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)

ఇఫ్టు అఖిల భారత కమిటీ పిలుపు మేరకు రెండు ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ ల ఆధ్వర్యంలో,కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను, ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ లు,మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం,లాభాల్లో ఉన్న వాటన్నింటిని అమ్మివేయడంను ఆపాలని,కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్,స్కీం వర్కర్ లను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని,హమాలీ,ఆటో అండ్ మోటారు వర్కర్ లకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని,భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని,భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ను ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించవద్దని,రాష్ట్రంలో 73 కు పైగా ఉన్న షెడ్యూల్డ్ రంగ జీ ఓ లను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడుదల చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ కార్మికులకు పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఇక్కిరి కుమార్, ఆలేటి వెంకటేష్, గుండె కుమార్,మైల నాగరాజు,గంగదారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగల ముఠాలో మామూలోళ్లు కాదు ఏకంగా థర్మల్ పవర్ ప్లాంట్ కే కన్నం



మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (నిజం న్యూస్)(గత కొంత కాలంగా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణ సంస్థ అయినటువంటి బీహెచ్ఈఎల్ కంపెనీకి చెందిన స్టోర్ యార్డ్ నుండి కాపర్ వస్తువుల దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల అరెస్టు చేయబడినది.)

గత కొంత కాలంగా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ శివారులో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వై టి పి ఎస్) నుండి దాని పరిసర గ్రామాలైన తాళ్ళవీరప్పగూడెం, సాత్ తండ, దుబ్బతండ గ్రామాలకు చెందిన వ్యక్తులు వై టి పి ఎస్ లోకి అక్రమంగా ప్రవేశించి, స్టోర్ యార్డ్ లో అన్‌లోడ్ చేసిన కాపర్ వస్తువులను దొంగిలించి, వాటిని తమ క్యాంపర్ వాహనాల ద్వారా మిర్యాలగూడ లోని పాత ఇనుము షాపులలో అమ్ముతూ, సొమ్ము చేసుకుంటున్న ముఠాను నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో, మిర్యాలగూడ 2-టౌన్ సీఐ పి.నాగార్జున ఆధ్వర్యంలో వాడపల్లి ఎస్సై, మిర్యాలగూడ 2-టౌన్ ఎస్సై మరియు వారి సిబ్బంది నేరస్తులను పట్టుకొని, ఇకముందు ఇలాంటి చర్యలకు పాల్పడకుండా వారిని అరెస్టు చేసి పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచినారు.నల్గొండ జిల్లాలో నేరాలు చేస్తే పోలీసులకు పట్టుబడతామనే భయం నేరస్తులకు కలిగించడంలో పోలీసులు విజయం సాధించారు. ఈ రోజు అనగా తేదీ 11-09-2024 ఉదయం పోలీసులకు నమ్మదగిన సమాచారం రావడంతో మిర్యాలగూడ 2-టౌన్ సీఐ పి నాగార్జున గారు, మిర్యాలగూడ రూరల్ సీఐ కె. వీరబాబు గారు తమ సిబ్బందితో కలసి పగడాల బాలరాజు యొక్క పాత ఇనుము షాప్ వద్ద నేరస్తులను పట్టుకొని అరెస్టు చేశారు.

స్వాధీన సొత్తు వివరాలు:1. నికర నగదు: ?26,00,000

2. (02) మహీంద్ర క్యాంపర్ వాహనాలుకేసు వివరాలు:1. %చీశీ. 221/2024 ఖ/ం 303(2), 317 (3) దీచీూూ,ూ% మిర్యాలగూడ-%××-(౧)

2. జతీ. చీశీ. 98/2024 ఖ/ం 379 ×ూజ,ూ% వాడపల్లి3. %జతీ. చీశీ. 168/2022 ఖ/ం 379 ×ూజూూ% మిర్యాలగూడ-%×-(౧)

అభినందనలు:

ఈ దొంగతనాల కేసు దర్యాప్తు, నేరస్తుల పట్టుబడినందుకు మిర్యాలగూడ 2-టౌన్ సీఐ పి నాగార్జున, మిర్యాలగూడ రూరల్ సీఐ కె వీరబాబు, సిసిఎస్ సీఐ జితేందర్ రెడ్డి మరియు సిబ్బంది అయిన హెచ్ సి విష్ణు వర్ధన్ గిరి, పుష్పా గిరి, వహీద్ పాషా, మిర్యాలగూడ 2-టౌన్ ఎస్సై వాడపల్లి ఎస్సై లను అభినందించారు.

## శివాజీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



వలిగొండ సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)

పట్టణ కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి దాత రేణుక దేవి హాస్పిటల్ డాక్టర్ రాఘవేంద్ర గౌడ్ సహకారంతో రామాలయం దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయవంతంగా నిర్వహించారు. శివాజీ యువజన సంఘం ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోనగిరి నవీన్, కుంభం వెంకటరమణారెడ్డి, నిరుడు బాను, బుంగమట్ల శ్రీను, మాటూరి శివకుమార్, శిష్టి సతీష్, సాయికుమార్, గంగదారీ విక్రమ్, తమ్మల పవన్, బుంగమట్ల మహేష్, చిన్న మహేష్, కూర సాయి, తమ్మళ్ల మహేందర్, మాటూరి గణేష్, ఆమనగంటి కార్తీక్, కూర శ్రీరామ్, కౌశిక్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బుక్షమయ్య గౌడ్



ఆలేరు సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఇటీవల మరణించిన రిక్షా కార్మికుడు కర్రే రాములు,కాసుల బాధ హరి,కటకం ఆంజనేయులు తల్లి మరియు రిపోర్టర్ ఎండి.జహంగీర్ భార్య వారి కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపిన మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్.వారి వెంట ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్,యువజన నాయకులు బీదని మధు,దయ్యాల సంపత్,కూతాటి అంజన్,జూకంటి చిన్న ఉప్పలయ్య,పెద్ద ఉప్పలయ్య,మొర్తల రమణారెడ్డి,జింకల భరత్,ఎండి.గోరమియా,ఎండి.ఆశు ఎండి.ఫయాజ్ సీస సత్తయ్య గౌడ్, ఎండి.జమాల్,పల్లె మహేష్ గౌడ్,ఎలుగల హరికృష్ణ,కందుల వినయ్, చిట్టిమిల్ల వెంకటేష్,దుడుక గణేష్,గట్టు శ్రీను,పులిపలుపుల శంకరయ్య,వెంకటేష్ బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమ దర్గా షెడ్డు నిర్మాణం తొలగించాలి..బజరంగ్ దళ్ జిల్లా కోకన్వీనర్ మార్క శ్రవణ్

రాజాపేట, సెప్టెంబర్ 11(నిజంచెపుతాం)

రాజపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద దర్గా షెడ్డు నిర్మాణం వెంటనే అధికారులు తొలగించాలని బజరంగ్ దళ్ జిల్లా కోకన్వీనర్ మార్కాశ్రవణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన సోషల్ మీడియా ద్వారా వివరాలు చెప్పారు. గతంలో తహసిల్దార్, ఎంపీడీవో, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయగా దర్గా షెడ్డు నిర్మాణాన్ని తొలగించగా తిరిగి మళ్లీ నిర్మించిన షెడ్డును అధికారులు తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే దర్గా షెడ్డు నిర్మాణం తొలగించక పోతే బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తొలగిస్తామని శ్రవణ్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా హామిని అమలు పరుస్తామని, రాష్టంలో రైతు భరోసా హామీపై రాష్ట ప్రభుత్వం నోరు విప్పడం లేదనీ

రాజాపేట సెప్టెంబర్11(నిజంచెపుతాం)

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా హామిని అమలు పరుస్తామని, రాష్ట్రంలో రైతు భరోసా హామీపై రాష్ట్ర ప్రభుత్వం నోరు విప్పడం లేదనీ ప్రజా పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేష్ అన్నారు. రైతు భరోసా హామీ ఉత్తాదే అయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతాంగాన్ని మోసం చేస్తుందన్నారు.ఖరీఫ్ సీజన్ పంట పెట్టుబడి మే,జూన్ నెలలో సహాయం చేయాల్సి ఉంది.ఖరీఫ్ సీజన్ పంట పూర్తి కావస్తున్న రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదన్నారు.వచ్చే నెల అక్టోబర్ లో రబీ పంట సాగు మొదలవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా హామీ పథకం పై స్పష్టమైన వైఖరిని ప్రకటించాలన్నారు.రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.రైతు భరోసా డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

ఆలేరు సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)




యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బస్ స్టేషన్ దగ్గర ఉన్న కటుకూరి రామచంద్ర రెడ్డి సుశీల దేవి విగ్రహాల వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో అమరులైన అమరవీరులందరికీ శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆనాడు భూమి కొరకు భుక్తి కొరకు తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో అమరులైన రామచంద్ర రెడ్డి,సుశీల దేవి,కోళ్ల కిషన్,కామ్రేడ్ బండ్లు నరసింహులు,కామ్రేడ్ యాదగిరి రెడ్డి,కామ్రేడ్ కర్రే మల్లయ్య,కాంగ్రెస్ గోరంతల రామచంద్ర రెడ్డి,ఆరుట్ల రామచంద్ర రెడ్డి,ఆరుట్ల కమలాదేవి ఇలా వందల మంది అమరులయ్యారు వీరందరి పోరాట స్ఫూర్తి త్యాగాలను ఈ ప్రభుత్వం పార్టీ పుస్తకాలలో పొందుపరచాలని వాళ్ల విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతన్న సాయుధ పోరాట 76వ వారోత్సవాలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం కట్కూరి రామచంద్రారెడ్డి,కట్కూరి సుశీల దేవి,నరసింహ,పోశయ్య ,సాయిలు,మంతపురి కర్రె మల్లయ్య,ఆకార యాదమిరెడ్డి,గోరంట్ల రామచంద్రారెడ్డి, వస్పరి సిద్దయ్య స్తూపాలను సందర్శించి వారికి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో ఆలేరు మండలంలో అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ కళ్యాణ్,కృష్ణ,బండి జంగమ్మ,చౌడబోయిన పరుశరాములు,ధారవోదయ పోతు ప్రవీణ్,కొండబోయిన రవి,జానమ్మ,ఆయిల్ సత్తయ్య, పల్లె శీను,భాగ్యమ్మ,గింజ హేమలత,ఉదయ,సరళ,కల్లపెల్లి మహేందర్,నర్సమ్మ,కటుకూరి రాంగోపాల్ రెడ్డి,సరిత,రేణుక,నవనీత,బొడ్డు ఆంజనేయులు,గిరబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం దగ్గర ఉన్న వినాయక మండపంలో అన్నదాన కార్యక్రమం



మునుగోడు సెప్టెంబర్ 11 (నిజం చెబుతాం): మునుగోడు మండల కేంద్రములో గ్రంథాలయం ప్రక్కన వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద 5 వ రోజు కమిటీ ఆధ్వర్యములో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది..మాజి సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు,ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మెన్ బొడ్డు నాగరాజు గౌడ్ లు పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జంపాల మారయ్య,ముత్తయ్య, లింగస్వామి,దోమలపల్లి నర్సింహ,శ్రీను, మునుగోటీ లింగస్వామి,ప్రసాద్,శంకర్ రెడ్డి,అర్చకులు మునగాల శ్రీనివాస్ చారి,భక్తులు పాల్గొన్నారు...

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లారీ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



పాల్గొన్న తెలంగాణ మైన్స్,ఇసుక అసోసియేషన్ ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్ 11,(నిజంచెబుతాం ):సంస్థాన్ నారాయణపురం, లారీ యూనియన్ అసోసియేషన్, గణనాథుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సంస్థాన్ నారాయణ పురానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మైన్స్,ఇసుక అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంస్థాన్ నారాయణపురం పందుల యాదగిరి గౌడ్,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి

## భక్తి శ్రద్ధలతో “అష్ట ద్రవ్య గణపతి హెూమం”

రాజాపేట, సెప్టెంబర్ 11(నిజంచెపుతాం)

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కొలువుదీరిన గణనాధునికి ప్రత్యేక పూజలు అనంతరం అష్ట ద్రవ్య గణపతి హెూమం శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ హెూమం నిర్వహించగా రిటైర్డ్ ఉత్తమ ఎంఈఓ బల్ల దామోదర్ వరలక్ష్మి, బుడమ సత్యనారాయణ పద్మ, నంగునూరు రాజు రితిక, ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. నవరాత్రి ఉత్సవాలలో గణపతి హెూమం నిర్వహించడం పట్ల కలిగే మంచిని ఆలయ అర్చక స్వాములు వివరించారు. గ్రామ అభివృద్ధి ప్రజల క్షేమం కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. ఇది సంతోష్, నాళ్ల శేఖర్, నంగునూరు జగదాంబ, మార్త జయశ్రీ, ఇమ్మడి రమాదేవి, ఉప్పల



## తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తుకు బాటలు



విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలి
ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది, ఆదర్శనీయమైనది
చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు గత 20 ఏండ్లకు పైగా పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న హమీద్ షేక్ సేవలు నిరూపమానం
వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం : డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్

మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (నిజం న్యూస్)

తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేస్తారని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అభిప్రాయపడ్డారు. టీచర్స్ మార్గదర్శనం మేరకు విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని అభిలషించించారు. ఉపాధ్యాయ దినోత్సవం- సెప్టెంబర్ 5 సందర్భంగా నల్లగొండ జిల్లా ప్రఖ్యాత స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్,సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులను ఘనంగా సత్కరించి బహుమతులు ప్రదానం చేసిన కార్యక్రమంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడారు. చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు గత 20 ఏండ్లకు పైగా పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న హమీద్ షేక్ సేవలు నిరూపమానమైనవని అభినందించారు. నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకొని నిల్చోవాలంటే విద్యార్థుల్లో ప్రేరణ అత్యవసరమని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం ద్వారా లేఖనా సామర్థ్యాలు వృద్ధి చెందుతాయని సూచించారు. గత 20 ఏండ్ల నుంచి 20 వేలకు పైగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన మిత్రులు హమీద్ షేక్ ను ఈ సందర్భంగా మరోసారి అభినందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులను బాధ్యతయుత భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదే అని డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని సామాజిక మాధ్యమాల వైపునకు మళ్లించకుండా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని కోరారు. వ్యాసరచన పోటీల్లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని అబీన ముస్కాన్ ప్రథమ స్థానంలో, ఆదిత్య హై స్కూల్ కు చెందిన 7వ తరగతి విద్యార్థిని జె.భవ్య ద్వితీయ స్థానంలో, అభ్యాస్ టెక్నో స్కూల్ కు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎల్.అక్షత తృతీయ స్థానంలో నిలిచారు. వీరితో పాటు కైరలి స్కూల్ కు చెందిన ఏడో తరగతి విద్యార్థి ఎ.అలెక్ తేజ్ కన్సోలేషన్ బహుమతికి ఎంపికయ్యారు. వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులను జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ చేతుల మీదుగా జ్ఞాపికలు, పతకాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ పోగుల సందీప్, నాగరాజు, సైదులు, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. -హమీద్ షేక్

## అన్నదాన కార్యక్రమం



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 11,(నిజంచెప్తుతాం): సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో 7వ,వార్డులోని గణేష్ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణేశుని పూజా కార్యక్రమాలు ముగించుకొని తధానంతరం అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గజం సత్యం పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గుజ్జరి శ్రవణ్ కుమార్, కాలనీవాసులు,గజం భద్రయ్య,గుజ్జరి శంకర్, కర్నాటి లింగస్వామి,ఐటిపాముల కుమారస్వామి,వాసం మహేష్,సుంకు పవన్,వాసం శివ,కొంగరి అశోక్,గంజి శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సహకారంతో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 11,(నిజంచెప్తుతాం): సంస్థాన్ నారాయణపురం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పులమోని గాలయ్య,ఇటీవల మరణించగా అతని దశదినకర్మ కార్యక్రమానికి అవసరమగు బియ్యం,ఇతర సరుకులను బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం,ఆధ్వర్యంలో గాలయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచినందుకు గాలయ్య కుటుంబ సభ్యులు ప్రభాకర్,కి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వడ్డెపెల్లి రాములు సాగర్,ఉప్పల శ్రీనివాసులు,చిలువేరు బుగ్గరాములు, గుండమల్ల సతీష్ కుమార్,ఎరోళ్ళ లింగస్వామి,ఎడ్ల సత్తయ్య,శికిలమెట్ల ప్రభాకర్, మందుగుల సాయికిరణ్,చింతకింది ఉషమ్మ,చిలువేరు యాదయ్య,గ్రామస్తులు భూపాని బలరాం,ఉపరమోని యాదయ్య,తదితరులు, పాల్గొన్నారు.

## బీసీలకు టిపిపిసీ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు హర్షం

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 11 (నిజంచెప్తుతాం): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బీసీ,సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, నియాకం పట్ల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్,ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బీసీల ఆకాంక్షలను గౌరవించే సామాజిక సమీకరణాలు దృష్టిలో పెట్టుకొని చివరికి బీసీలకు పిసిసి అధ్యక్ష పీఠం కట్టబెట్టి బీసీ,లను గౌరవించిన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ,కి మల్లికార్జున ఖర్గే,కి రేవంత్ రెడ్డి,కి బీసీల తరపున ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు.

## బీసీ కుల గణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని హైకోర్టు తీర్పు బీసీ సంఘాలు హర్షం




మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంఘాలు హైకోర్టు ఇచ్చిన తీర్పును హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించాయి. హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ కుల గణన తర్వాతే నిర్వహించాలని తీర్పు ఇవ్వడం పట్ల బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కాలేజీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జ్యోతిరావు పూలే విగ్రహం వరకు ప్రదర్శన చేశారు.

బీసీల ఐక్యతపై పిలుపు

ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత మాట్లాడుతూ, "బీసీలందరూ ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తప్పకుండా 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయించాలని" విజ్ఞప్తి చేశారు. బీసీల ఐక్యతతోనే తమ హక్కులు సాధించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు.బీసీ నాయకుల కీలక పాత్ర ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాశరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కోల సైదులు, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు సిరిసినగండ్ల ఈశ్వర చారి, సిహెచ్ వెంకటేశ్వర్లు యాదవ్, సురేష్ యాదవ్, బీరప్ప, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నీటి కేటాయింపులు పెంచాలి

మోటార్ల కెపాసిటీ పెంచడానికి ప్రపోజల్స్ రెడీ చేయండి
మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి



చౌటుప్పల్,సెప్టెంబర్ 11(నిజంచెప్తుతాం): మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మిషన్ భగీరథ,గ్రిడ్ పనుల తీరు పై అధికారులతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.లింగోటం నీటి శుద్ధి కేంద్రం నుండి మునుగోడు నియోజకవర్గానికి జరిగే నీటి సరఫరా ఎలా ఉంది? ఎంతవరకు సరిపోతుంది? ఇంకా ఎంత అవసరం ఉందనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మిషన్ భగీరథ తాగునీటి కేటాయింపులు జరగలేదని,పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి కేటాయింపులు పెంచాలన్నారు.దీనికోసం మోటార్ల కెపాసిటీ పెంచాల్సి ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి అధికారులు తీసుకురాగా వెంటనే మోటార్ల కెపాసిటీ పెంచడానికి కావలసిన ప్రపోజల్స్ పంపించాలని అధికారులను ఆదేశించారు.రాబోయే కాలంలో మునుగోడు నియోజకవర్గంలోని చండూరు,చౌటుప్పల్ మున్సిపాలిటీలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, భవిష్యత్తు జనాభాను దృష్టిలో ఉంచుకొని తాగునీటి కేటాయింపులు జరగాలని కోరారు.వచ్చే వేసవి వరకు నియోజకవర్గంలో తాగునీటి కొరత లేకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీటిని అందించాలన్నారు.

## తెలంగాణ మైండ్స్,ఇసుక లారీ,ఓనర్స్ అసోసియేషన్ మీడియా ప్రతినిధిగా పెసర సుధాకర్ రెడ్డి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్ 11,(నిజంచెప్తుతాం):తెలంగాణ మైన్స్,ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ సోషల్ మీడియా కన్వీనర్ గా పెసర సుధాకర్ రెడ్డి,ని అసోసియేషన్ నియమించింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ మైన్స్,ఇసుక లారి ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సూర్వి దామోదర్ గౌడ్,తెలంగాణ మైన్స్,ఇసుక లారి అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పందుల యాదగిరి గౌడ్,తెలంగాణ మైన్స్,ఇసుక లారి అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు మునుకుంట్ల అంజయ్య గౌడ్,వీరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగినది.

## నూతన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ కి పుష్పగుచ్చం అందచేస్తున్న మహ్మద్ రజాక్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 11,(నిజంచెప్తుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం,గ్రామం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ రజాక్,గాంధీ భవన్లో నూతనంగా ఎన్నికైన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయుడు,ఓయూ జేఏసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుకుడాల బాలకృష్ణ నేత,తదితరులు, పాల్గొన్నారు.

## పిఎసిఎస్ పాలకవర్గ సమావేశం



చౌటుప్పల్,సెప్టెంబర్ 11(నిజంచెప్తుతాం):

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చౌటుప్పల్ పాలకవర్గ సమావేశం సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘ సభ్యులు పలు తీర్మానాలు చేశారు. సంఘ జమా ఖర్చులు సంఘ కార్యదర్శి చదివి వినిపించగా సభ్యులు ఆమోదించారు.సంఘం యొక్క సర్వసభ్య సమావేశం 28/9/ 2024 రోజున జరుపుటకు తీర్మానించారు.సంఘ గోదాం పైన రైతు శిక్షణా కేంద్రాన్ని నూతనంగా నిర్మాణం చేయాలని తీర్మానించారు. అనంతరం సంఘంలో సబ్ స్టాఫ్ గా పనిచేసిన వై.చంద్రయ్య పదవి విరమణ పొందిన సందర్భంగా అతనిని శాలువతో సన్మానించి, అతని పదవి విరమణ బెనిఫిట్స్ 7,66,000/- రూపాయలచెక్కును ఆయనకు అందజేశారు.ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు చెన్నగొని అంజయ్య గౌడ్,డైరెక్టర్లు దుర్గా కృష్ణ,పబ్బతి వెంకటయ్య,దోడ్డి శ్రీశైలం,దుబ్బాక శశిధర్ రెడ్డి,పానుగోతు సుర, దౌడీ బాలరాజు మరియు సంఘ కార్యదర్శి వై.రమేష్ పాల్గొన్నారు.

## నీట్ పీజీ సెట్-2024 ఫలితాల్లో చౌటుప్పల్ వాసికి జాతీయ స్థాయిలో 123వ ర్యాంకు



చౌటుప్పల్,సెప్టెంబర్ 11(నిజంచెప్తుతాం):

నీట్ పీజీ సెట్-2024 ఫలితాలలో చౌటుప్పల్ కు చెందిన డాక్టర్ గుగులోతు సచిన్ సాయి నాయక్ జాతీయ స్థాయిలో (ఎస్టి) విభాగంలో 123 వ ర్యాంకు సాధించాడు.సచిన్ సాయి తల్లిదండ్రులు గుగులోతు శంకర్ నాయక్ పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ కాగా తల్లి అరుణ గృహిణి.సచిన్ సాయి ప్రాథమిక విద్యాభ్యాసం చౌటుప్పల్ లో కొనసాగగా, ఎంబీబీఎస్ హైదరాబాదులోని పటాన్ చెరువు మహేశ్వరి మెడికల్ కళాశాలలో పూర్తి చేశాడు. ఎంబిబిఎస్ లో 66% మార్కులు సాధించి,ఏ విధమైన కోచింగ్ తీసుకోకుండా ఇంటి వద్దనే చదువుకొని పరీక్షలు రాసి జాతీయస్థాయిలో 123 ర్యాంకు సాధించాడు.ఈ సందర్భంగా బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, పలువురు అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన ఎస్ఐ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పత్రికా విలేకరులు



వలిగొండ సెప్టెంబర్ 11 (నిజం చెప్తుతాం)

వలిగొండ మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై యుగేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు, తరంగాలు పత్రిక విలేకరి బల్గూరి వెంకటరెడ్డి, తొలి అడుగు పత్రిక విలేకరి దంతూరి లక్ష్మయ్య.

## బీసీ కులగణనపై హైకోర్టు తీర్పు పట్ల బీసీ సంక్షేమ సంఘం హర్షం




మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (నిజం న్యూస్)

ఫలించిన బీసీల పోరాటం,బీసీ కులగణన వెంటనే ప్రారంభించాలి అని జాజుల లింగంగౌడ్ అన్నారు. కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మిఠాయిలు తినిపించడం జరిగింది.ఈ సంధర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బీసీల కుల గణన చేయాలని హైకోర్టు తీర్పు వెలువరించడం పట్లా యావత్ బీసీ సమాజం హర్షిస్తుందని అన్నారు.హైకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెంటనే కులగణనపై రూట్ మ్యాప్ ప్రకటించాలని అన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు హైకోర్టులో సుదీర్ఘ వాదనల తర్వాత బీసీల పక్షాన న్యాయం ధర్మం ఉందని గ్రహించి కులగణను నిర్వహించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని తీర్పు ఇవ్వడం శుభపరినామం అని అన్నారు హైకోర్టులో బీసీలకు న్యాయం జరుగుతుందని ఆశ కలిగిందన్నారు బీసీ సంక్షేమ తరపున వాదించిన అడ్వకేట్ లకు లింగంగౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, ఈడిగ శ్రీనివాస్, గణం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి అండగా స్నేహబలం



భర్త మరణాంతరం ఇబ్బందుల్లో కుటుంబం
ఆర్థిక సహాయం అందజేసి ఆదుకున్న స్నేహితులు

రామన్నపేట సెప్టెంబర్ 11 (నిజం చెప్తుతాం)

స్నేహితురాలికి అండగా స్నేహితుల బలం చేకూరింది. భర్త మరణాంతరం ఇబ్బందుల్లోకి వెళ్ళిన కుటుంబాన్ని చూసి చిన్ననాటి స్నేహితులే ఆదరించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బోగారం గ్రామానికి చెందిన గుర్రం పారిజాత భర్త నరేందర్ ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మరణించారు. భర్త మరణాంతరం భార్య పారిజాత, ఇద్దరు పిల్లలను కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా మారి తీరని కష్టాల్లోకి వెళ్ళింది. విషయం తెలిసిన చిన్ననాటి స్నేహితులు స్పందించి రూ.10000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి, గోగు ఝాన్సీ రాణీ, రాపోలు హేమలత, కూరేళ్ళ నవనీత లు ఉన్నారు.

# యాదాద్రిలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అనుమతులు

సంతోషం వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 11(నిజంచెపుతాం) యాదాద్రి మెడికల్ కాలేజి ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజ్ ఏర్పాటు కావడం శుభసందర్బం అన్నారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక కృషి వల్ల యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదాద్రి మెడికల్ కాలేజ్ ఏర్పాటు కాబోతుంది.యాదాద్రి మెడికల్ కాలేజి లో ఈ అకాడమిక్ సంవత్సరంలో 50మంది విద్యార్థులతో ప్రారంభం కాబోతోంది.ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ కి ప్రత్యేక ఆదేశాలు జారీచేసింది.కాగా కొన్ని రోజుల క్రితమే యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండాగే తో కలసి పరిశీలించడం జరిగింది.

# వాత్సల్య ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల విభాగంలో ఘనంగా విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన దినోత్సవ వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 11(నిజం చెపుతాం)

భువనగిరి మండల పరిధిలోని అనంతారం గ్రామంలో వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ డే ను యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ దుర్గా ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ...వాత్సల్య కళాశాలలో గత 24 సంవత్సరాలుగా చక్కని సాంకేతిక విద్యను అందించి ఎంతోమంది గొప్ప ఇంజనీర్లను అందించామని చాలా మంది అధ్యాపకులు దశాబ్దాలుగా కళాశాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ ఇంచార్జ్ గొల్లెపల్లి సురేష్, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కక్కెర్ల రామకృష్ణ,గోగురి వెంకటేష్,సరుగు కరుణాకర్,బేతాళ నర్మద,గోధుమల ప్రతిభ, మధిర పరమేశ్వరి, రామాంజనేయులు,కొంక రేఖ,బత్తిని నర్మద, ముంజంపల్లి శృతి నాన్ టీచింగ్ స్టాఫ్ స్వాపిక, కావ్య కల్పన, గోపాలకృష్ణ,శంకర్, చంద్రశేఖర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ సంఘ ప్రధాన కార్యదర్శిగా పూజారి వెంకటేశ్వర్లు ఎన్నిక

ఆలేరు సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంఘ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికలో జూనియర్ కాలేజీల ప్రిన్సిపల్ సంఘ అధ్యక్షునిగా భూదాన్ పోచంపల్లి ప్రిన్సిపల్ బొందుగుల సురేష్ రెడ్డి సురేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా ఆలేరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పూజారి వెంకటేశ్వర్లు ఎన్నుకోబడ్డారు.అదే విధంగా వైస్ ప్రెసిడెంట్ గా కే.ప్రభాకర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీగా జి.ప్రభా జస్టిస్,లేడీ సెక్రటరీగా బి.మాతేశ్వరి లు ఎన్నికైనట్టు ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పూజారి వెంకటేశ్వర్లు మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ కార్యాలయం సభ్యత నమోదు కార్యక్రమం.



సభ్యత్వ నమోదు చేసుకున్న పట్టణ బిజెపి అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి.

నేరేడుచర్ల 11(నిజం చెపుతాంన్యూస్):

నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయం నందు నేరేడుచర్ల పట్టణ బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభంకార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు, సూర్యాపేట జిల్లా సభ్యత్వ ప్రముఖ్, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్ల శ్రీలతరెడ్డి చేతుల మీదుగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ పత్రాన్ని అందుకున్న పట్టణ అధ్యక్షుడు సంకలమద్దిసత్యనారాయణ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కిషన్ మోర్చా అధ్యక్షుడు తాళ్ల నరేందర్ రెడ్డి, బిజెపి నాయకులు ఉరుమిళ్ళ రామ్మూర్తి, శంకర్ రెడ్డి, డికొండ వెంకన్న, కాలం నాగయ్య, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 11 నిజం చెపుతాం

ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు తుంగతుర్తి సీఐ శ్రీనివాస్ బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. స్థానిక సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్ఠంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని వేధింపులపై100కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైనపాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం నందు ఎస్సై భగవాన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ సహదేవ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

## వైన్ షాపులను తలపిస్తున్న బెల్ట్ షాపులు

- వైన్ షాపులో దొరకనీ బ్రాండ్ బెల్ట్ షాపుల్లో లభ్యం
- అక్రమ బెల్ట్ షాపులపై చర్యలేవి
- రాత్రి 12 దాటిన లిక్కరుకు డోకా లేదు
- పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో పదుల సంఖ్యలో బెల్టులు



సెప్టెంబర్ 11 నిజం చెపుతాం

సూర్యాపేట జిల్లా... మండల కేంద్రం తో పాటు మండల గ్రామాలలో విచ్చలవిడిగా పది ఇండ్లకు ఒక బెల్ట్ షాప్ వెలవడంతో అర్ధరాత్రి దాటిన ఆగని బెల్ట్ షాప్ యజమానులు తాగి రెచ్చిపోతున్న మద్యం ప్రియులు ఒకపక్క పెట్రోలింగ్ జరుగుతున్న మరోపక్క సీక్రెట్ గా బెల్ట్ షాప్ నడిపిస్తున్న మద్యం వ్యాపారులు బెల్ట్ షాపులకు పర్మిషన్ లేదని అధికారులు చెబుతు స్థానిక మండల కేంద్రంలోని వైన్ షాప్ ల వద్ద ఎమ్మార్పీ ధరలకే మద్యం ఇస్తుండడంతో అక్రమాలకు పాల్పడుతున్న బెల్ట్ షాప్ యజమానులు ఒక్కొక్క క్వార్టర్ మరియు బీర్ కు 30 నుండి 40 రూపాయలు చొప్పున మద్యం ప్రియుల వద్ద వసూలు చేస్తూ లాభాలు ఘటిస్తున్న వ్యాపారులు చోద్యం చూస్తూ....చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

## హుజూర్నగర్ రోడ్ లో గణేష్ మండపం దగ్గర మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్.



నేరేడుచర్ల11( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల హుజూర్నగర్ రోడ్ లోని గణనాథుని అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ నేరేడుచర్ల మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ అలక సరిత సైది రెరెడ్డి నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొణతం చిన్న వెంక రెడ్డి 3 వ వార్డు కౌన్సిలర్ షహనాజ్ బేగంకరిముల్లా మరియు కొణతం రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు గణేష్ మండపం నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# రామాపురం అంగన్వాడి కేంద్రాలలో పోషణ మహోత్సవాలు ...

అంగన్వాడి సూపర్వైజర్ ఎన్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో.



నేరేడుచర్ల 11(నిజం చెపుతాం న్యూస్):

సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషణ మాస ఉత్సవాలు జరుగుతున్నాయని అంగన్వాడి సూపర్వైజర్ ఎన్ . రాజ్యలక్ష్మితెలియజేశారు, నేరేడుచర్ల మండలంలోని రామాపురం అంగన్వాడీ కేంద్రంలో ఈ.సి.సి.ఈ డే ,న్యూట్రిషన్ -డే జరిగింది . ప్రీ స్కూల్ పిల్లలకు రాయడం, చదవడం పుస్తకాలను కుడి నుండి ఎడమకు ఏ విధంగా పుస్తకాన్ని తిరిగి వేయాలి, ఈ కార్యక్రమంలో నేర్పించడం జరిగింది. నర్సరీ ,ఎల్కేజీ ,యూకేజీ పిల్లలకు విడివిడిగా కార్యక్రమాలు నేర్పించడం జరుగుతుంది ఆటపాటలతో విద్యను అందించడం వారి సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలియజేశారు. గర్భవతులు బాలింతలు ఆరోగ్యంతో పాటు శిశువులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని , పోషకాహార ప్రాధాన్యత వంట చేసే విధానంలో మార్పులు చేయడం వల్ల పోషకాలు నష్టపోకుండా ఎలా వంట చేయాలి అని డెమో స్టేషన్ ద్వారా తెలియజేయడం జరిగింది. ప్రతినెల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి బరువులు ఎత్తులు తీసి తల్లులకు పోషణ గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం కూడా అంగన్వాడి టీచర్ల ద్వారా చేస్తున్నామని ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రం యొక్క సేవలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆర్. ప్రీతి , పి. అన్నమ్మ హెడ్మాస్టర్ ప్రధానోపాధ్యాయులు %ఎ%.అనంతరెడ్డి ,గర్భవతులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల అంగనవాడి సెంటర్ -2 లో ఘనంగా పోషణ మాసం ఉత్సవాలు



నేరేడుచర్ల 11(నిజం చెపుతాం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాస ఉత్సవాలు ఈనెల ఒకటో తారీకు నుండి 30వ తారీఖు వరకు నిర్వహిస్తున్నారు దానిలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అంగన్వాడి సెంటర్-2లో పోషణ మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండవ వార్డు కౌన్సిలర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం అంగన్వాడి టీచర్ వింజమూరు వెంకటయ్య రెండో వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ అంగనవాడి సెంటర్ కు వచ్చే ఆహారాన్ని గుడ్లు పాలు బాలామృతం మొదలగువాటిని గర్భిణీ స్త్రీలు బాలింతలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంజమూరి వెంకటయ్య సైదులు ఆశా వర్కర్ వి గురవమ్మ ఏ డబ్ల్యు హెచ్ పి నాగమణి బాలింతలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక:



గరిడేపల్లి మండలం సెప్టెంబర్ 11 నిజం చెబుతాం:

గరిడేపల్లి మండల కేంద్రము జీవము గల దేవుని సంఘం నందు గరిడేపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవ ఎన్నిక జరిగినది. ఈ సమావేశం మాజీ అధ్యక్షులు పాస్టర్ %జూ%.దేవదానం అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో

సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ జి డేవిడ్ రాజు మరియు గౌరవ సలహాదారులు పాస్టర్ సామ్యూల్ గుండు జిల్లా సభల కన్వీనర్ పాస్టర్ పాల్రాజు హుజూర్నగర్ నియోజకవర్గ ప్రెసిడెంట్ పాస్టర్ టీ సుధాకర్ సమక్షంలో కమిటీ ఎన్నిక చేయడం జరిగింది.గరిడేపల్లి మండల గౌరవ అధ్యక్షులుగా పాస్టర్ జాకబ్ రాజు ,ప్రెసిడెంట్ గా పాస్టర్ ఏ .పౌలు ,వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ కరుణాకర్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ కోటేశ్వరరావు , సెక్రటరీ పాస్టర్ ప్రభు కిరణ్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్ చిట్టిబాబు , ట్రెజరర్ పాస్టర్ లక్ష్మణ్ నాయక్ ,గౌరవ సలహాదారులు పాస్టర్ పి ఇమ్మానుయేలు , పాస్టర్ జకర్య ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్ ఎం జేమ్స్ జేమ్స్ ఆనంద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఇట్టి సమావేశమునకు గరిడేపల్లి మండల పాస్టర్స్ 30 మంది పాస్టర్స్ హాజరు అయినారు

# వ్యాధుల నుంచి రక్షణపై విజ్ఞాన్ విద్యార్థుల అవగాహన...



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)11- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విజయవాడ వరద ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలకు అధిక వర్షం, వరదల వచే కాలానుగుణ వ్యాధుల నుంచి రక్షణ ఎలా పొందాలో అవగాహన కల్పించారని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్సలర్ మాట్లాడుతూ యూనివర్సిటీకి చెందిన 280 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మూడు గ్రూపులుగా విడిపోయి విజయవాడ నగరంలోని తోట వారి వీధి, నందమూరి నగర్, ఇందిరా కాలనీల్లోని ప్రజలకు వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారని తెలియజేసారు. ఇంట్లో, పరిసరాల్లో దోమలు, ఈగలు లేకుండా చూసుకోవాలన్నారు. వరద సమయం కాబట్టి ఇంట్లో ఉన్న విద్యుత్ ఉపకరణములు జాగ్రత్తగా వినియోగించాలన్నారు. ఇంటి లోపల, ఇంటి బయట, రోళ్లు వంటి సామాగ్రిలో నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటిని తాగాలని, ఆహార పదార్థాల పైన మూతలు ఉంచాలని, కూరగాయలు, పండ్లను మంచి నీటితో కడిగిన పిమ్మటే ఉపయోగించాలని సూచించారు. అతిసార వ్యాధి లక్షణాలు ఉన్న ఎడల ఇంటి వద్ద లభించే ద్రవ పదార్థాలు తీసుకోవాలని లేదా దగ్గరలోని ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. వరద సమయం కాబట్టి వరద నీటితో పాటు పాములు, తేళ్లు మొదలగునవి ఇంటి పరిసర ప్రాంతాల్లోకి చేరి ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. దోమలు ఇంట్లోకి రాకుండా ప్రతి రోజు సాయంత్రం తలుపులను, కిటికీలను మూసి వేయాలన్నారు. వరద సహాయక చర్యల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్మెస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్స్, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చట్రాపల్లి బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది



పాడేరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్

నిజం న్యూస్ అల్లూరి జిల్లా/ గూడెం కొత్త వీధి (సెప్టెంబర్ 11 )

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గూడెం కొత్త వీధి మండలంలోని జరిగిన జల ప్రళయంలో చట్రాపల్లి గ్రామస్తులు తీవ్రంగా నష్టపోయారని వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తుందని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ తెలిపారు. ఈ మేరకు గూడెం కొత్త వీధి మండల అభివృద్ధి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. కురిసిన అకాల వర్షాల వలన తుపాను ప్రభావంతో రెండు రోజులుగా భారీ ఎత్తున వర్షాలు కొరవడం వలన గూడెం కొత్త వీధి మండలం నుండి సీలేరు వరకు రహదారులు పూర్తిగా కొట్టుకుపోవడం జరిగిందని అలాగే చట్రాపల్లిగ్రామంలో జరిగిన సంఘటన పట్ల ఆయన స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి బాధితులతో మాట్లాడి వారికి చేపట్టాల్సిన అన్ని రకాల కార్యక్రమాలను చేపట్టారు ప్రభుత్వం బాధితులు అందరిని ఆదుకుంటుందని ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు అలాగే ప్రస్తుతం గూడెం కొత్త వీధి నుండి దారకొండ వరకు రహదారి పనులు వేగంగా చేపట్టడం అధికారులు సమన్వయంతో పనులు చేపట్టడం వలన రహదారి పనులు దారకొండ వరకు క్లియర్ అయ్యాయని ఇంకా దారకొండ నుండి సీలేరు వరకు రహదారి క్లియరెన్స్ చేయాల్సి ఉందని ఆ పనులు కూడా రేపటి లోగా పూర్తి చేయడం జరుగుతుందని ప్రస్తుతం తాత్కాలికంగా ఎల్లుండి రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తర్వాత పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పిఓ తెలిపారు. చట్రా పెల్లి జలప్రళయం సంఘటనలో తీవ్రంగా గాయపడిన వారిని విశాఖ కేజీహెచ్ కు తరలించడం జరిగిందని వారికి మెరుగైన వైద్య సహాయం అందే విధంగా చర్యలు తీసుకున్నమని ఆయన అన్నారు. రహదారి పనుల పునరుద్ధరణలో వివిధ శాఖల అధికారుల పనితీరుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు అధికారులు రాత్రులు పగలు శక్తి వంచన లేకుండా చేసిన పని కారణంగా ఇప్పుడు కాస్త రహదారి మెరుగుపడే పరిస్థితి నెలకొందని మరి కొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో రహదారి మెరుగుపడి రవాణా వ్యవస్థ ప్రారంభమవుతుందని ఐటీడీఏ పీవో అభిషేక్ తెలిపారు. ఈ సమావేశంలో గూడెం కొత్త వీధి మండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# చట్రపల్లి గ్రామాన్ని సందర్శించి తక్షణమే సహాయ చర్యలు



జికే వీధి ఎస్సై అప్పలసూరి

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 11)

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం, గాలికొండ పంచాయతీ పరిధిలోగల చట్రాపల్లి గ్రామంలో కొండ చరియలు జారిపడి ఒక మహిళ మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి, అదేవిధంగా కొన్ని వెళ్లి ధ్వంసం కాగా మేకలు, పశువులు నష్టపోవడం జరిగింది. సదరు గ్రామాన్ని అల్లూరి సీతారామ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్ గారు మరియు చింతపల్లి ఇన్చార్జి ఏఎస్పీ గారైన ధీరజ్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జీకే విధి మరియు సీలేరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సదరు గ్రామాన్ని సందర్శించి తక్షణ సహాయంగా సదరు గ్రామస్తులకు అవసరమైన రగ్గులు, బట్టలు, ప్రతి కుటుంబానికి అందజేయడం జరిగింది. వారికి పునరావాస కేంద్రానికి తరలించి బోజన సదుపాయాలు ఏర్పాటు జరుగుతుంది.మరియు ఐటీడీఏ పీవో గారు సందర్శించి వారి యొక్క ఆస్తి నష్టాన్ని మరియు ఇల్లు కోల్పోయిన వారికి కొత్త ఇల్లు కట్టేస్తామని భరోసా ఇచ్చారు. తర్వాత వారితో కలిసి భోజనాలు చేశారు

# జీకే వీధి సీలేరు రోడ్డు క్లియరెన్స్ పనులు సరవేగంగా జరుగుతున్నాయి



లిసప్పర్ల నుండి చట్రాపల్లి గ్రామానికి సుమారు 10 కిలోమీటర్లు కాలినడకన చేరుకున్న పిఓ

నిజం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు (సెప్టెంబర్ 11:) సీలేరు –జీకే వీధి ప్రధాన రహదారి పునరుద్ధరణ పనులు సర్వయంగా జరుగుతున్నాయని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధితులందరినీ అన్ని విధాల ఆదుకుంటామని స్పష్టం చేశారు. బాధితుల పరిస్థితులపై ముఖ్యమంత్రి కార్యాలయం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందని చెప్పారు. బుధవారం ఉదయం 10 గంటలకు సంపంగి గొంది గ్రామానికి ఆయన చేరుకున్నారు. సంపంగి నుండి సప్పర్ల వరకు ప్రధాన రహదారులు మట్టి తొలగింపు పనులను పరిశీలించారు. సప్పర్ల గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రంలో బాధితులకు ఏర్పాటుచేసిన సహాయ పునర్వశి కేంద్రాన్ని సందర్శించారు. బాధితులకు మధ్యాహ్న భోజనం స్వయంగా వడ్డించి బాధ్యతలతో పాటు కలిసి సహపంక్తి భోజనాన్ని చేశారు. చట్ర పల్లీ గ్రామానికి చెందిన 33 కుటుంబాలకు, 25 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, కేజీ మంచి నూనె, సబ్బులు, దుప్పట్లు, చీరలు, వంట సామాగ్రి, ఇతర నిత్యావసర సరుకులు బాధితులకు పంపిణీ చేశారు. బాధితులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని విధాల ఆదుకుంటామని భరోసా కల్పించారు. అక్కడనుండి ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురిని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. సప్పర్ల నుండి పది కిలోమీటర్ల మేరకు కాలినడకన బురద రోడ్లలో ప్రయాణించి చట్ర పల్లి గ్రామానికి అతి కష్టం మీద గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో కొండ చరియలు విరిగిపడిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నాలుగు ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని చెప్పారు. బాధితులలో ఒకరికి కాలు విరిగిపోయిందని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తామన్నారు. అవసరమైతే విశాఖపట్నం కెజిహెచ్ తరలించి మెరుగైన వైద్యం అందించడానికి చర్యలు చేపడతామన్నారు. చప్పట్లు పిహెచ్సి నుండి మరో ఇద్దరిని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించామని అన్నారు. సప్పర్ల నుండి సీలేరు వెళ్లే రహదారులు 12 చోట్ల కొండ చర్యలు జారిపడ్డాయని చెప్పారు. ఇంజనీరింగ్ అధికారులు హైవే అధికారుల సహాయంతో మట్టి తొలగింపు పనులు చేస్తున్నారని చెప్పారు. రానున్న 24 గంటల్లో జీపులు ప్రయాణించే విధంగా అధికారులు పనులు చేస్తున్నారని అన్నారు.

అధికారులు రోడ్డుని వేగంగా క్లియర్ చేయడంతో తిరుగు ప్రయాణంలో జీపులో ప్రయాణించారు. మరొక జెసిబి ని చట్ర పల్లి గ్రామానికి పంపించి మట్టి తొలగింపు పనులు చేస్తున్నారు. అంతకుముందు సప్పర్ల లో అధికారులతో సమావేశం అయ్యారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు విద్యుత్ సమస్యలు రహదారి సమస్యలపై సమగ్రమైన సర్వే చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్ ఎం.రాజు, రహదారులు భవనాల శాఖ ఈఈ బాలసుందర్ బాబుఎంపీడీవోలు తాసిల్దార్లు ఇతర అధికారులు పాల్గొన్నారు

# చట్రపల్లి గ్రామస్తులకు తమ వంతు ఆర్థిక సహాయం జన సైనికులు



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు (సెప్టెంబర్ 11 )

గాలికొండ పంచాయతీ చట్రాపల్లి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. అక్కడ పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. ప్రత్యక్షంగా అక్కడ పరిస్థితులను చూసి చలించిపోయి ఇలాంటి కష్ట సమయాల్లో మనం ఆ గ్రామ ప్రజలకు ఆదుకోవాల్సిన పరిస్థితి బాధ్యత మనందరి పైన ఉంది నా వంతుగా చిరు సాయం ఒక అయిదు వేల రూపాయలు ఆ గ్రామ ప్రజలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే దాతలు ఎవరైనా చట్రాపల్లి గ్రామస్తులకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు రావాలని గూడెం కొత్త వీధి మండలంలోని ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఆ గ్రామ ప్రజలను ఆదుకోవాలని మనస్పూర్తిగా వేడుకుంటున్నాను.

# మిర్యాలగూడలో పిడిఎస్ రైస్ అక్రమ రవాణా గుట్టురట్టు: నలుగురు అరెస్టు

మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (నిజం న్యూస్)



మిర్యాలగూడ: పిడిఎస్ రైస్ అక్రమ రవాణా గుట్టు రట్టు చేస్తూ మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మిర్యాలగూడకు చెందిన ఖాజా మొయినిద్దీన్ అనే వ్యక్తి ఆధ్వర్యంలో, డ్రైవర్ ఆంగోతు హరి సహకారంతో అశోక్ లేలాండ్ దోస్త్ వాహనాన్ని ఉపయోగించి రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం లభించడంతో పోలీసులు రంగంలోకి దిగారు.మొయినిద్దీన్ గత కొంతకాలంగా మిర్యాలగూడలో రేషన్ బియ్యం సేకరించి, ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లాకు చెందిన కల్లూరి లింగయ్య, మండపాటి నరసింహారావు, బొమ్మిరెడ్డి రమేష్ సహకారంతో గూడూరుకు పంపిస్తూ ఉంటాడని గుర్తించారు. గూడూరు నుండి కొప్పుల అప్పారావు సమర్పణలో, అక్రమ రవాణా సదరు రైస్ ను కాకినాడ పోర్ట్ వరకు తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ ఆపరేషన్‌లో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు నేతృత్వంలో, టూ టౌన్ పోలీసులు డ్రైవర్ ఆంగోతు హరి, బొమ్మిరెడ్డి రమేష్, కొప్పుల అప్పారావును అరెస్టు చేశారు. వారి నుండి 48 బియ్యం బస్తాలు (24 క్వింటాళ్లు) స్వాధీనం చేసుకోవడంతో పాటు వాహనాన్ని కూడా సీజ్ చేశారు. నిందితులను జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు.ఇట్లు,ఇన్స్పెక్టర్, టూ టౌన్

# ఉప్పల పెద్దులు కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్,11,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తండ్రి ఉప్పల పెద్దులు,ఇటీవల మరణించడం జరిగింది.వారిని బిజెపి పార్టీ ఎంపీ ఈటెల రాజేందర్,పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులను వేగవంతం చేస్తాం..

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



మిర్యాలగూడ సెప్టెంబర్ 11 (నిజం న్యూస్)

మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలంలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిపై సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు.అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ 2వ యూనిట్ సమకాలీకరణ జరిగింది. మీడియా సమావేశంలో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క “యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ పనులను వేగవంతం చేసి, అన్ని యూనిట్లను పూర్తి స్థాయిలో ప్రారంభిస్తాం” అని హామీ ఇచ్చారు. గత పాలకుల చేసిన పొరపాట్లను పునరావృతం కాకుండా, ప్రణాళికాబద్ధంగా పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు.పవర్ ప్లాంట్ పరిసర గ్రామాలలో భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు పూర్తిస్థాయి న్యాయం చేస్తామన్నారు. స్థానిక శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో రైతులను గుర్తించి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వినాయకుని మండపం వద్ద అన్నదానం నిర్వహించిన దళిత సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టరేట్ రెడ్డి మల్ల పార్వతి

మహేశ్వరం, సెప్టెంబర్ 11 నిజం, న్యూస్ ప్రతినిధి: వినాయక చవితి సందర్భాన్ని పురస్కరించుకొని నాలుగవ రోజు నరసింహ బస్తిలో డాక్టర్ రెడ్డి మల్ల పార్వతి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. వినాయకునికి కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తధనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, అనిత, రాములమ్మ, అఖిల్, ఉదయ్ కుమార్, విశాల్, అమన్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు కాదు బిజెపి పార్టీ తీర్పు

## - ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బేర బాలన్న.

మహేశ్వరం, సెప్టెంబర్ 11 నిజం, న్యూస్ ప్రతినిధి:ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అది సుప్రీంకోర్టు తీర్పు కాదని, అది బిజెపి పార్టీ ఇచ్చిన తీర్పు అని రంగారెడ్డి జిల్లా ఎస్సీ రిజర్వేషన్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు బేర బాలన్న అన్నారు. బుధవారం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా ఢిల్లీలో వర్గీకరణకు వ్యతిరేకంగా వందలాది దళిత సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న బహిరంగ సభకు మద్దతుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేర బాలకిషన్ బాలన్న, నర్సింగ్ రావు, జంగ్లీ కిషన్, గంగం శివశంకర్, నరేష్, తునికి పద్మాకర్, సునీల్, సంతోష్ ల ఆధ్వర్యంలో వందలాదిమంది మాల సంఘాల నాయకులు సరూర్నగర్ తాసిల్దార్ ఆఫీస్ ముందు భారీ ప్రదర్శనగా వచ్చి తాసిల్దార్ ఆఫీస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న మాల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 50 లక్షల మంది మాలల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరు ప్రయత్నించిన తీవ్రంగా ప్రతిఘటిస్తామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ మాలల విశ్వరూపాన్ని చూపిస్తామని గత 15 రోజుల క్రితం మాల ఎమ్మెల్యేలు మాల ఎమ్మెల్సీలు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ముఖ్యమంత్రి కలిసి విజ్ఞప్తి కూడా చేస్తామని అన్నారు. తెలంగాణలో ఎస్సీ కులగనబెట్టిన చేపట్టాలని తెలంగాణలో ఎస్సీలకు ఇప్పుడు ఉన్నటువంటి 15% నుండి 20 శాతం రిజర్వేషన్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా మాలలకు తెలంగాణ ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు రాక, ఉద్యోగాలు రాక దళిత బంధు లాంటి పెద్ద పథకాన్ని కూడా పూర్తిగా మాలలకు రాకుండా కుట్రలు చేసినారని వారు ధ్వజమెత్తారు. మనువాద మందకృష్ణ మాటలు నమ్మి తెలంగాణ ప్రభుత్వం ఏదైనా తొందరపాటు చర్యలు చేపడితే తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని, దీనికి పూర్తిగా ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాలల బద్ధ వ్యతిరేకులు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు లు తెలంగాణ రాష్ట్రంలో దళితులందరూ కలిసి ఉంటే మనువాద ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని గ్రహించిన ఈ నాయకులకు తగిన విధంగా బుద్ధి చెప్తామన్నారు. కిషన్ రెడ్డి, రఘునందన్ రావు గారి దగ్గర ఉన్న కోట్లాది రూపాయల బ్లాక్ మనీని మందకృష్ణ మీద పెట్టుబడులు పెట్టి ఎస్సీ రిజర్వేషన్లు ఎత్తి వేసేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు. మాల సంఘాల నాయకులు అందరూ కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యుల ఇండ్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎస్సీ రిజర్వేషన్లు 15 నుంచి 20 శాతం పెంచే వరకు.. పోరాడుతామని వారు తెలియజేశారు. అనంతరం వర్గీకరణ అంశంపై తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు పెరికే కృష్ణ , ప్రకాష్, గంగం శివశంకర్, నాలుకల నర్సింగ్ రావు, తునికి పద్మాకర్, జంగ్లీ కిషన్, నరేష్, సంతోష్ మహేశ్వరం నియోజవర్గం, ఎల్బీనగర్ నియోజకవర్గం మాల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యమైన పోషకాహార భోజనాలను అందించాలి

## - కలెక్టర్ కె. శశాంక.




మహేశ్వరం, సెప్టెంబర్ 11 నిజం, న్యూస్ ప్రతినిధి:అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన పోషకాహార భోజనాలను అందించాలని కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని అంగన్వాడీ 1,2 కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల ఎదుగుదలకు మంచి పోషకాలు ఉండే చిరుధాన్యాలను ఎల్లప్పుడు అందించాలని అన్నారు. పిల్లలకు అతి తొందరగా అర్థమయ్యే రీతిలో ప్రీస్కూల్ కార్యక్రమాలను కొనసాగించాలని ఆయన సూచించారు. మెనూ ప్రకారం గర్భిణీలకు గుడ్లు, పాలు అందించాలని అన్నారు. అంగన్వాడీ సెంటర్లలో మూత్రశాలలు, మంచినీటి సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పద్మజారమణ, సిడిపిఓ శాంతి శ్రీ, తాసిల్దార్ సైదులు, తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ వెంకటరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, సెప్టెంబర్ 11 నిజం, న్యూస్ ప్రతినిధి: బడంగ్ పేటలోని 28వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బంగారు అశోక్ ఏర్పాటు చేసిన వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాల పూజలతో యావత్ దేశంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందన్నారు. అనంతరం గోశాలలో ఉన్న గోమాతకు పూజలు నిర్వహించారు. మద్యం సేవించి, మత్తు పదార్థాలతో నిమజ్జనాలకు రావొద్దన్న పోలీస్ నిబంధనలు పాటించాలని కేఎల్ఆర్ కోరారు. ఈకార్యక్రమంలో బడంగ్ పేట కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎవరితో మాట్లాడి భూమి మార్కెట్ ధరకు కొనుగోలు చేశావు

## - నా కుమారుడిని భయబ్రాంతులకు గురిచేసి తహసీల్దార్ కార్యాలయంలో సేల్ డీడ్ చేసుకున్నారు.
## - ఆధారాలు ఉంటే పోలీస్ స్టేషన్ లో ఎందుకు చూపించడం లేదు.
## - యాతం జంగయ్య యాదవ్.




మాడ్గుల సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం): మండల పరిధిలోని నాగిళ్ళ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 521/2 లో 22 గుంటల భూమి ఫిరోజ్ నగర్ గ్రామానికి చెందిన పట్టాదారు యాతం శివ 2020 సంవత్సరంలో తన అవసరాల నిమిత్తం కడ్తాల్ మండలం చరికొండ గ్రామానికి చెందిన కొప్పుల కిరణ్ వద్ద పట్ట పాసుబుక్ ఒరిజినల్ తనక పెట్టి 3 లక్షలు నా కుమారుడు యాతం శివ తీసుకున్న మాట వాస్తవమే కానీ 2021లో 11 లక్షలు 2022 సంవత్సరంలో 6 లక్షలు ఈ సంవత్సరం ఏప్రిల్ 19 న భూమి రిజిస్ట్రేషన్ సమయంలో 2 లక్షల రూపాయలు నా కుమారునికి ఇవ్వకుండ భయబ్రాంతులకు గురిచేసి 22 గుంటల భూమిని 22 లక్షల రూపాయలకు మార్కెట్ ధరకు మేము మా ఇష్టపూర్వకంగా అమ్మ లేదని నా కుమారుడిని భయబ్రాంతులకు గురి చేసి అక్రమంగా పట్టా చేసుకున్నారని యాతం జంగయ్య యాదవ్ ఆరోపించారు.గత కొన్ని నెలల నుండి కొప్పుల కిరణ్ గౌడ్ కొంత మందితో కలిసి మమ్మల చంపడానికి ప్రయత్నిస్తున్నారని యాతం జంగయ్య యాదవ్ ఆరోపించారు.నా కుమారునికి ఇచ్చిన డబ్బులకు ఆధారాలతో వస్తే నేను డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని యాతం జంగయ్య యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు కూర్చొని మా భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న కొప్పుల కిరణ్ గౌడ్ పొజిషన్లో లేకున్నా ఇతరులకు పట్టా చేయడానికి ప్రయత్నిస్తున్నాడని పట్టా నిలుపుదల చేయాలని సంబంధిత అధికారులను వేడుకుంటున్నాడు.

# మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరును స్వాగతిస్తున్నాం

## - ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ ఎస్. వరుణ్ కుమార్
## - ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్.



మహేశ్వరం, సెప్టెంబర్ 11 నిజం, న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ నడి బొడ్డు న ఉన్న కోటిలోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టడాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం స్వాగతిస్తుందని ఆ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ ఎస్ . వరుణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ముంబై నుంచి హైదరాబాద్ కు ప్రత్యేకంగా విచ్చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మూల నివాసి మాలాజీ తో కలిసి వారు పాల్గొన్నారు. హైదరాబాదులోని సమాంతర వాయిస్ లో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీర నారి చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలని వారు కోరారు. బాంచన్ అనే బతుకుల నుండి విముక్తి కల్పించిన వీరనారి చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని దేశ దేశాలకు చాటిన చాకలి ఐలమ్మ అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని వారు పేర్కొన్నారు. జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు అంగులీ మాలాజీ హైదరాబాద్ నాయకురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

# నీ స్థాయి ఏందో తెలుసుకుని మాట్లాడు

## - ప్రవర్తన మార్చుకోబీపిచ్చి పిచ్చి ప్రేలాపనలు మానుకో
## - ఆదివాసి గూడెలలో అడుగు కూడా పెట్టవు
## - పదవుల కోసం పూటకో పార్టీ మారిన మీరా విమర్శించేది
## - ధ్వజమెత్తిన ఆదివాసీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు




పినపాక సెప్టెంబర్ 11(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక సోషల్ మీడియా లో కాంగ్రెస్ పార్టీ గల్లీ నాయకులు ఇష్టం వచ్చినట్టు ఆదివాసి నాయకుడు రేగా కాంతారావు మీద విమర్శలు చేస్తున్నారని,మీ స్థాయి ఏందో తెలుసుకొని మాట్లాడితే మంచిగా ఉంటదని లేకపోతే ఆదివాసీల మధ్య అడుగు కూడా పెట్టలేవని హెచ్చరించారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ఆనాడు అవసరమై అధికార పార్టీలోకి వెళ్లి ఆర్థికంగా సామాజికంగా వెనుకబడ్డ తన జాతిని పురోగమన దిశగా నడిపించాలని ఆశపడి పార్టీ మారి తన ఆదివాసి అన్నదమ్ములకు, పోడుపట్టాలని ఇప్పించి, రైతుబంధు రైతు బీమా వంటి సకల సౌకర్యాలు కల్పించిన ఘనత రేగా కాంతారావుది అని, అలాగే మా ఆదివాసీలకు గొందిగూడెం ఇసుక వాగు, తుమ్మలచెరువు లోతు వాగు, వెంకటాపురం నుంచి మామిళ్లవాయి బీటీ రోడ్డు, తుమ్మలచెరువు నుంచి సాయిబులగుంపు బిటి రోడ్డు, గొందిగూడెం నుంచి ఎలకలగూడెం బీటీ రోడ్డు, ఆదివాసీలకు సౌకర్యంగా ఉండటానికి అశ్వాపురం నుంచి గొందిగూడెం,తుమ్మలచెరువు మీదుగా మొండికుంట వరకు బిటి రోడ్డు,ఇవన్నీ మంజూరు చేసిన మహనీయుడు రేగా కాంతారావు అని అన్నారు,,ఈనాటి మీ పర్యటన లో ఒరగబెట్టింది ఏమీ లేదని ,వాగు అవతల మా ఆదివాసీలు వుంటే అక్కడకు వెళ్లలేక ఇవతల వుండి చేతులు వూపి వచ్చారని,కమిషన్లకు కాకపోతే ఒక ఆదివాసి ఎమ్మెల్యే అయిఉండి ఆదివాసీలు కష్టపడుతుంటే, చచ్చిపోతూ ఉంటే వారికి, మేకలు పశువులు వరదల్లో కొట్టుకుపోయి బ్రతుకు కష్టమై ఉంటే, వరదలు వస్తే ఆసుపత్రులకు వెళ్లలేక గర్భిణీలు కష్టపడతా ఉంటే,సౌకర్యం కల్పించలేక మొక్కుబడి చూపులు చూసి పోతున్నారని. మీరు నిజంగా ఆదివాసీల అభివృద్ధికి కట్టుబడి ఉంటే మంజూరైన పనులు పూర్తి చేసి మాట్లాడాలని ఈ విధంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం పర్యటన



భద్రాచలం సెప్టెంబర్ 11 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం వరదలు సమీక్షా సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలం ఎమ్మెల్యేతెల్లంవెంకట్రావునిమర్యాదపూర్వకంగాకలిసినపినపాకనియోజకవర్గ నాయకులు మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఆర్డీవో కార్యాలయం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకలెక్టర్,ఎస్పీ, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మరియు జిల్లా ఉన్నతాధికారులతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వరదలలో ఇల్లు,పశువులు నష్టపోయిన వారికి ప్రభుత్వంతరపునఅందజేయనున్న ఆర్థిక సహాయం నకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రజల నుండి స్వీకరించాల్సిన దరఖాస్తులు గోదావరికి పెరుగుతున్న వరద కారణంగా రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో అధికారులు తీసుకోవాల్సి జాగ్రత్తల గురించి జరిగిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు.

# ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ఆశిష్పురి నాగ బాబా



గండిపేట్, సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం): కార్వాన్ నియోజకవర్గ నాన్నల్ నగర్ డివిజన్లో ఉన్న కోవెల రంగనాయక స్వామి ఆలయం ఆవరణలో 31 రోజులపాటు హెూమ కార్యక్రమం నిర్వహించనున్నారు .దేవీ నవరాత్రుల సందర్భంగా శివలింగ ప్రతిష్టాపన చేయనున్నట్టు సంఘ సేవకులు సిరుగుమల్లి రాజు తెలిపారు. మంగళవారం కోవెల రంగనాయక స్వామి ఆలయం ఆవరణలో హెూమం కార్యక్రమాన్ని వారణాసికి చెందిన ఆశిష్పురి నాగబాబ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిరుగుమల్లి రాజు వస్తాది మాట్లాడుతూ ధర్మ పరిరక్షణలో అందరం భాగస్వామి కావాలన్నారు. పూజారి అభినందన్ స్థానిక నాయకులు జనార్ధన్, జగన్నాథం, నర్సింగ్ రావు, శోభా పాండే, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రసీదులు ఇవ్వాల్సిందే

## - కాంగ్రెస్ మండలం అధ్యక్షులు రామనాధం



పినపాక సెప్టెంబర్ 11(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక పినపాక మండలంలో కొందరు ఎరువుషాపుల యజమానులు రైతులకు రసీదులు ఇవ్వకుండా, అధికరేట్లకు పెస్టిసైడ్స్ కెమికల్స్ పురుగుమందులు అమ్ముతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాధం అన్నారు. సోమవారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. రైతులు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, ఎరువులు షాపుల యజమానులు రైతులకు కొన్న సరుకుకు బిల్లు ఇవ్వకుండా అధిక రేట్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల ప్రభుత్వం అని , రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. పురుగుమందులకు అధిక రేట్లు వసూలు చేయడం, బిల్లులు ఇవ్వకపోవడంపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

# ఒక మహిళను వేధింపులకు పాల్పడ్డ రిపోర్టర్

## - మహిళా ఆత్మహత్య యత్నం మహిళను హైదరాబాద్ హాస్పిటల్ కు తరలింపు



పినపాక సెప్టెంబర్ 11(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక పినపాక మండలంలో ఒక మహిళను వేధించిన రిపోర్టర్ మహిళ ఆత్మహత్యాయత్నం ఆత్మహత్య కు పాల్పడిన మహిళా ను హైదరాబాద్ ఆసుపత్రికి తరలింపు రిపోర్టర్ పరార్ అయినట్లు సమాచారం రిపోర్టర్ కరకగూడెం మండలం కు చెందినవాడిగా గుర్తింపు రిపోర్టర్ పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు కేసు నమోదు చేసుకున్న పోలీస్ లు మహిళా మృతి మృతి చెందిన మహిళా పై దర్యాప్తు చేస్తున్న కొత్తగూడెం డి ఎస్ పి

# అటవీ అమరవీరుల సంస్కరణ దినోత్సవ వేడుకలో అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం



## - అటవీ రక్షణ అందరి బాధ్యత

భద్రాచలం సెప్టెంబర్ 11 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం:మానవాళి మనుగడకు ప్రాణవాయువు అందిస్తూ,సకల జనుల హితం కోరుతున్న అడవులను రక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సభ బుధవారం హైదరాబాదులోని నెహ్రూ జూలాజికల్ పార్కులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అడవిని కాపాడుతూ చక్కని విధులు నిర్వహిస్తున్న అటవీ ఉద్యోగుల సేవలను గుర్తు చేశారు.అమరులైన అటవీఉద్యోగులకునివాళులర్పించారు.అడవిని మనం కాపాడితే, అవి మనకు రక్షణ ఇస్తాయని, భావితరాలకు అండగానిలుస్తాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకంపై ప్రధాన దృష్టి సారించి, నర్సరీల పెంపకం చేపడుతోందని తెలిపారు. వన్యప్రాణులను కూడా రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కల పెంపకం వాటి ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.డోబ్రీయల్ పి.సి.సి ఎఫ్.తెలంగాణా, డి.ఆర్.మేరు.పి.సి.సి. ఎఫ్.జిలన్స్, డి. ఆర్.వర్ణ పి.సి.సి.ఎఫ్, అడ్మిన్,డి. ఆర్. ప్రియాంక వర్గీస్ సి.సి.ఎఫ్.డి ఆర్.రామలింగం సి.సి.ఎఫ్ ప్రొడక్షన్,ఎస్.జెఆశ సి.సి.ఎఫ్ ఎస్.రాంబాబు డి.ఎస్.ఎఫ్, మెండెం జయరాజు, రౌతు నరసింహారావు తదితర రిటైర్డ్ అటువై శాఖ ముఖ్య అధికారులు, ప్రస్తుత అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

# రామగుండం నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి నగర మేయర్

రామగుండం సెప్టెంబర్ 11, నిజం న్యూస్. రామగుండం నగరంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు.రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం పాలక వర్గ 15 వ సర్వ సభ్య సమావేశం జరిగి%శీ%ది.ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రామగుండం నగరంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రివర్యులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా శంఖు స్థాపన చేసుకున్న వివిధ అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయని అన్నారు.సుమారు..8వేల కోట్ల అంచనా వ్యయంతో రామగుండం కు,800 మెగా వాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రివర్యులు శ్రీధర్ బాబు కు,పట్టువద లకుండా సాధించిన ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ కు కౌన్సిల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం నగరాన్ని మోడల్ సిటీ గా తీర్చిదిద్దడానికి ప్రజలు భాద్యతగా వ్యవహరించి చెత్తను తడి చెత్త,పొడి,చెత్త గా ఇంటి వద్దనే వేరు చేసి విభజించడంతో పాటు, ఆరు బయట వేయకుండా మున్సిపల్ సిబ్బందికి, వాహనాలకు అందించాలని అన్నారు.చెత్త రోడ్లు, కాలువల్లో వేసిన వారికి ఇక నుండి జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఇంట్లో విధిగా కనీసం ఒక చెట్టయినా పెంచాలని,అన్నారు.ఫూట్ పాత్ లను,రోడ్లను దురాక్రమణ చేయవద్దని



కోరారు.ఈ మేరకు ఎం ఎల్ ఎ ఆదేశాలననుసరించి కౌన్సిల్ అజెండా లో ఈ అంశాలను పొందుపర్చినట్లు తెలిపారు. కాగా విష పూరిత రసాయన వ్యర్థాలను బయటకు వదిలిన ఆర్ ఎఫ్ సి ఎల్ పై తగు చర్యలు తీసుకోవాలని తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ..పలువురు సభ్యులు ప్లకార్డులతో పోడియం వద్దకు వచ్చారు. ఎం ఎల్ ఏ ఆదేశాలతో తాను,కమిషనర్ కలిసి ఆయా ప్రాంతాల్లో పర్యటించడంతో పాటు,విష రసాయనాలు కాలువలోకి వదలడం పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్.ఎఫ్ సి.ఎల్ యాజమాన్యాన్ని హెచ్చరించినట్లు మేయర్ తెలిపారు.గందర గోళం ఏర్పడిన నేపధ్యంలో 15 నిమిషాల పాటు సభను మేయర్ వాయిదా వేశారు. తిరిగి సభ ప్రారంభమైన తరువాత ఆర్ ఎఫ్ సి ఎల్ అంశంతో సహా మొత్తం 23 అంశాలతో అజెండా ప్రవేశ పెట్టారు.సానిటేషన్ వర్కర్స్ సొసైటి కి చాలా ఏళ్లుగా ఎన్నికలు జరగలేదని పలువురు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయగా నిబంధనలననుసరించి ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ సి హెచ్ కాంత్ హామీ ఇచ్చారు.వీధి దీపాల నిర్వహణా సంస్థ ఇ.ఇ .ఎస్.ఎల్ సంస్థ పట్టించుకోని పరిస్థితులలో డివిజన్ లలో వీధి దీపాల సమస్య పరిష్కారానికి నగర పాలక సంస్థ పలు చర్యలు తీసుకుంటున్నదని కమిషనర్ వివరించారు.టెండర్ పిలిచి అర్హత పొందిన ఏజెన్సీ ద్వారానే చీపుర్లు తెప్పించడం జరుగుతుందని మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,నగర పాలక సంస్థ తో పాటు,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్ లోని, రాఘవాపూర్ ప్రాంతం శివారులో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



రామగుండం సెప్టెంబర్ 11, నిజ%శీ% న్యూస్. ఆరుగురు అరెస్ట్, రూ.5,030 నగదు,06 సెల్ ఫోన్లు స్వాధీనం రామగుండం కమిషనరేట్, పెద్దపల్లి జిల్లా,బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని,రాఘవ పూర్ శివారు ప్రాంతంలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్,ఎస్ఐ మరియు సిబ్బందితో పేకాట స్థావరం పైన రైడ్ చేసి,5,030 రూపాయల నగదు,06 మొబైల్‌లు,పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## పట్టుబడిన నిందితుల వివరాలు

1.కుమ్మరి సుదర్శన్,తండ్రి పేరు పోషాలు,61 సంవత్సరాలు,కూలి, రాఘవపూర్. 2.కీసారపు శ్రావణ్,తండ్రి పేరు కుమారస్వామి,30 సంవత్సరాలు,మున్నూరు కాపు,వ్యవసాయం, రాఘవపూర్,3.చాగంటి అశోక్,తండ్రి పేరు ఎల్లయ్య,33 సంవత్సరాలు లారీ డ్రైవర్, రాఘవపూర్,4.సాగర్ల నరేష్,తండ్రి పేరు ఓదెలు,29 సంవత్సరాలు,ఇటుక బట్టి సూపర్ వైజర్,ముదిరాజ్, రాఘవపూర్,5.కొమ్ము రాజు,తండ్రి పేరు పేరు మధునయ్య,28 సంవత్సరాలు, లారీ డ్రైవర్,యాదవ్, రాఘవపూర్,6.పసుపునుటి అనిల్, తండ్రి పేరు మొగిలి,29, సంవత్సరాలు, మంగలి,లారీ డ్రైవర్, రాఘవపూర్. పట్టుబడిన వ్యక్తులను, స్వాధీనం చేసుకున్న నగదు,మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

# ఎన్.టీ పీ.సీ లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో..సభ్యత్వ నమోదు



రామగుండం సెప్టెంబర్ 11,నిజం న్యూస్. సోమవారం రాత్రి ఎన్.టి. పి.సి మండల బిజెపి సభ్యత్వ నమోదు సమావేశం,అన్నపూర్ణ కాలనీలోని గణేష్ మండపం వద్ద నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సభ్యత్వ ప్రముఖులు, క్యాతం వెంకటరమణ హాజరై,మాట్లాడుతూ.. హైందవ ధర్మ పరిరక్షణకు అభ్యున్నతికి,దేశ ఔన్నత్యానికి, సార్వభౌమత్వ పరిరక్షణకు, పాటుపడుతున్న పార్టీ బిజెపి అని ప్రజలు విశ్వసిస్తున్నారని పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును బట్టి స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు.అలాంటి వారందరినీ బిజెపిలో చేర్చుకోవాలని తెలియజేశారు.మచ్చలేని నాయకునిగా అవినీతికి తావు లేకుండా కేంద్రంలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీని,ప్రపంచం లోని దేశాలన్నిటికీ మార్గనిర్దేశం చేస్తు..భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టుటకు,ఎనలేని కృషి చేస్తున్న,కారణజన్ముడు నరేంద్ర మోడీ అని, కొనియాడారు.పార్లమెంటు ఎన్నికలలో రామగుండం అసెంబ్లీలో 45 వేల పైగా ఓటు వేశారని అందులో కనీసం75% అయినా,35 వేల మందిని పార్టీలో సభ్యులుగా చేర్చుకోవాలని తెలియజేస్తూ..ఆన్లైన్ పద్ధతిలో సభ్యులను పార్టీలో చేర్చుకునే ప్రక్రియను కార్యకర్తలకు వివరించారు.మండల బిజెపి అధ్యక్షుడు మిట్టపల్లిసతీష్,అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాండ్ల ధర్మపురి,తోట కుమారస్వామి, సత్యనారాయణ, చిరంజీవి,దొబ్బెట కమల్,సప్ప నాగరాజు, సిలివేరి అంజి,పల్లికొండ నర్సింగ్,కొండపలకల నరేష్,జూల విజయ్ తదితరుల తో పాటు 40 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ విస్తృతంగా పర్యటించారు



చెన్నారావుపేట్ రిపోర్టర్ సెప్టెంబర్ 11(నిజం న్యూస్ )ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నెక్కొండ చెన్నారావుపేట మరియు టీక్య తండాలోని మెడికల్ క్యాంపు, నర్సంపేటలోని డెంగ్యూ కేస్ ఏరియాలలో పర్యటించి వైద్యాధికారులకు సిబ్బందికి తగు సూచనలు అందించడం జరిగినది.వర్షాకాల ప్రభావం వలన అంటువ్యాధులు మలేరియా, డెంగ్యూ, చిక్కునుగునియా, మెదడువాపు ,రక్త విరోచనాలు, నీళ్ల విరోచనాలు ,జ్వరాలు వ్యాప్తి వ్యాప్తి చెంది అవకాశము ఎక్కువగా ఉన్నది .కాబట్టి ఉద్యోగులు ఇంటింటి సర్వే చేసి జరగ్రస్తులను గుర్తించి పరీక్షలు చేసి తగు చికిత్సలు అందించి ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలని మరియు ఉద్యోగ సమయమును పాటించి హెడ్ క్వార్టర్ లో ఉండాలని హెచ్చరించినారు...ప్రజలు స్వచ్ఛందంగా మురికినీటిని, నిలువ నీటిని తొలగించి, దోమలు పుట్టకుండా కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి చేసిన నీటిని కాచి వడపోసిన తర్వాత తాగాలని, వేడి ఆహార పదార్థాలను మాత్రమే భుజించాలని తెలిపినారు.డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఏరియాలలో వైద్య సిబ్బంది మరియు ఎంపీడీవో సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బందిచే మురికి కాలువను శుభ్రం చేయించాలని, ఆంటీ లార్వల్ స్ప్రింగ్ ,ఫాగింగ్ చేయించాలని తెలిపినారు.గ్రామాలలో, తండాలలో, తప్పనిసరిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించి ప్రజలకు వ్యాధులకు రాకుండా అవగాహన కల్పించాలని తెలిపినారు.ప్రతిరోజు గర్భిణీ స్త్రీలను పర్యవేక్షిస్తూ వారిని డెలివరీ కొరకు సురక్షితమైన ప్రభుత్వ దావకానలకు పంపించాలని కోరినారు.జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్దేశించిన లక్ష్యాలను కూడా పూర్తి చేయాలని ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రహేలా తన్వీర్ డాక్టర్ సరోజ డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# అమరవీరుల ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడుతాం

**- కామ్రేడ్ బి విజయ సారథి, సిపిఐ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి.**

తొర్రూర్ సెప్టెంబర్ 11(నిజం న్యూస్)తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11 నుండి 17 దాకా నిర్వహిస్తున్నటువంటి సందర్భంలో మొదటిరోజు తొర్రూరు మండలంలో సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఈరోజు తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామాల్లో గల తమ్మెర వెంకటరామ నరసయ్య స్థూపానికి మరియు తెలంగాణ అమరవీరుల స్తూపాలకి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి. విజయ సారథి పాల్గొన్నారు. అమ్మాపురం లో గల స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి ఊరేగింపు నిర్వహించారు. కామ్రేడ్ విజయ సారథి మాట్లాడుతూ బ్రిటీష్ వలస పాలనకు నైజాం సైన్యానికి వ్యతిరేకంగా పోరాడి, కోట్లాదిమంది ప్రజలలో చైతన్యాన్ని రగిలించిన యోధులే తెలంగాణ సాయుధ పోరాట యోధులు. రాచరిక వ్యతిరేక పోరాటాన్ని ,హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించే మత చాందసవాదుల కుట్రలను తిప్పికొట్టాలని, అన్నారు. తెలంగాణ చరిత్రలోనూ, పోరాటం తోను సంబంధంలేని మతోన్మాద శక్తులు ఇవ్వాల తెలంగాణ చరిత్రకు మతంరంగును పులుముతున్నాయి. ప్రజలకు, ప్రజాపీడకులైన దొరలు, దేశముకులకు మధ్య జరిగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ మతంరంగు అంటుగడుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట వాస్తవిక గాధ నేటి యువతరానికి తెలియాల్సి ఉంది. ఆనాటి రైతుల పంటలను, భూస్వాములు బలవంతంగా లాక్కుంటున్న పరిస్థితులలో, దొరల దౌర్జన్యాలను ఎదిరించిన కామ్రేడ్ ఐలమ్మ లాంటి వీరవనితలకు ,గుత్పసంఘం వెన్నుదన్నుగా నిలిచింది. ఉద్యమంపై



నీచంగా దాడులు చేస్తూ, అరాచకాలకు పాల్పడిన భూస్వాములపై, సామాన్య ప్రజలు తిరగబడ్డారు. సాంప్రదాయ ఆయుధాలతో భూస్వాములను ఎదుర్కోలేమని భావించిన కమ్యూనిస్టు పార్టీ, 1947 సెప్టెంబర్ 11న సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది. రజకర్ల అధ్యక్షుడు కాసిం రజిని అయినా, దానికి ఉపాధ్యక్షుడు ఇదే విసునూరు రామచంద్రారెడ్డి. ఇవాళ ఏ రజివీని అయితే దుర్మార్గుడిగా, కూని కోరుగా మాట్లాడుతున్నామో,అందులో భాగస్తుడే ఈ విసునూరు రామచంద్రారెడ్డికి కూడా భాగం ఉన్నది .అతని తల్లి జానకమ్మ ,అతని కొడుకు బాబు దొర, చేసిన అఘాయిత్యాలకు, అకృత్యాలకు, జనం ఇప్పటికీ చెప్పుకుంటూ ఉంటారు. అటువంటి తరుణంలో అమ్మాపురం గ్రామం సాయుధ పోరాటయోధులకు నిలయమైంది. ఈ గ్రామం నుంచి ఆనాడు కొండపల్లి గోపాలరావు నాయకత్వంలో ప, గూడెల్లి ఎల్లయ్య, దొనక రాములు, గుంటుక అయిలయ్య,కొత్తూరు నరసయ్య, జనగం సోమయ్య, కొలిపాక సాయన్న, ముదుపు రామిరెడ్డి తదితరులు ఈ పోరాటంలో పాల్గొని, జాల్నా జైలుకు వెళ్లి వచ్చారు .అలాగే ఈ రజాకారుల మూకల దౌర్జన్యానికి ఈ గ్రామాల్లోనే వడ్డేపల్లి పుల్లయ్య, కడుదుల గోపయ్య అనే వ్యక్తులను సజీవదహనం చేసిన చరిత్ర ఈ గ్రామానికి కలదు. కావున ఇటువంటి పోరాటాలను నేడు యువత తెలుసుకొని, ఈ తెలంగాణ పోరాటాలను వక్రీకరిస్తున్న వ్యక్తులకు, పార్టీలకు, బుద్ధి చెప్పవలసిన అవసరం ఉంది. తదనంతరం కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ఆనాటి పోరాటయోధుల స్ఫూర్తితోనే, మేము ఇంకా ముందుకు నడుస్తామని ,వారి ఆశయ సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తామని ,చెబుతూ ఆనాటి యోధుల కుటుంబాలను ఘనంగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది . తదనంతరం హరిపిరాల గ్రామంలో కామ్రేడ్ వల్లపు కొమరెల్లి స్థూపానికి, వెంకటాపురంలోని మొగుళ్ళ మల్లయ్య స్తూపానికి, తొరూరులోని మన్నూరు వెంకటయ్య స్తూపాలకు పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమా బిక్షపతి,మండల కార్యదర్శి. బందుమహేందర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మను ,డి హెచ్ పి ఎస్ నాయకులు గూడెల్లి ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి బూరుగు యాదగిరి, గ్రామ మాజీ సర్పంచులు గూడెల్లి ఎల్లయ్య, మామిళ్ళపల్లి రమేషు, కోటగిరి ఏకాంతం, జనగం శ్రీనివాస్, పంజాల పాపయ్య పబ్బోజు బ్రహ్మచారి తదితరుల పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

రామగుండం సెప్టెంబర్ 11, నిజ%శీ% న్యూస్. రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ ఐపిఎస్ లతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు.అనంతరం హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో..సీపీ స్వయంగా పోలీస్ సిబ్బంది,తబిత ఆశ్రమం,రామగుండం,ఎం డి హెచ్ డబ్ల్యూ ఎస్( మంథని డివిజన్ హ్యాండ్ క్యాఫ్డ్ వెల్ఫేర్ సొసైటీ),బాలల సంరక్షణ ఆశ్రమం, గోదావరిఖని,లోని పిల్లలకి భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేయడం జరిగింది.అనంతరం సందర్భంగా సీపీ మాట్లాడుతూ...ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రజలు,పోలీస్ అధికారులు,సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా రామగుండం కమిషనరేట్ పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు,యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని,ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు.అనంతరం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో గత ఐదు రోజులుగా విశేష పూజలు



అందుకున్న గణనాథుని శోభయాత్రను సీపీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో,పోలీస్ అధికారులు సిబ్బంది,పిల్లలు,మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గోదావరి నది లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,



గోదావరిఖని ఏసిపి రమేష్ బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,ఏఆర్ ఏసీపీ సురేంద్ర,ఏఓ అశోక్ కుమార్,వివిధ విభాగల ఇన్స్పెక్టర్ లు, పెద్దపల్లి,మంచిర్యాల పరిధిలోనీ సీఐ లు ఆర్ఐలు దామోదర్, మల్లేశం,సంపత్,శ్రీనివాస్ ఆర్ఎస్ఐ లు,స్పెషల్ పార్టీ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు నెలల్లో కులగనణ చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**- ఫలించిన జాజుల శ్రీనన్న పోరాటం... కుల గణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు...**

**- బీసీ సంక్షేమ సంఘం నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్11(నిజం న్యూస్ )బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ చేస్తున్న పోరాటం ఫలించిందని మంగళవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుకు బుధవారం నర్సంపేట పట్టణంలోని జ్యోతిభాపూలే ప్రాంగణం వద్ద మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన చేయాలని ప్రభుత్వం నిర్ణయించి హైకోర్టుకు ప్రభుత్వం వివరణ ఇచ్చిందని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలో బీసీల గణన పూర్తి చేసేందుకు 2 నుండి 3 నెలల సమయం పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం కోర్టును వివరణ కోరినట్లు సీజే అలోక్ ఆరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన డివిజన్ బెంచ్‌కు తెలంగాణ అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్ రెడ్డి ఈ విషయాన్ని తెలియజేశారని తదుపరి తీర్పును మూడు నెలలకు వాయిదా వేసిందని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిటిషన్ లో బీసీల గణన పూర్తయ్యే వరకు తెలంగాణలో జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచుల ఎన్నికలు నిర్వహించ వద్దని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని అదే విధంగా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయకుండా స్టేట్ ఈసీకి ఆదేశాలు ఇవ్వాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరడం జరిగిందని ఇట్టి పిటిషన్ ను విచారించిన కోర్టు మూడు నెలలకు వాయిదా వేసిందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఇచ్చిన మూడు నెలల గడువులో బీసీ గణన పూర్తి చేయాలని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్ చారి, చెన్నూరి రవి ముదిరాజ్, మరుపల వీరస్వామి కురుమ,



బేతి భాస్కర్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, గాండ్ల శ్రీనివాస్, కొలిపాక సుధాకర్, సంకటి శ్రీనివాస్ గౌడ్, ఆవుల పృథ్వీరాజ్, మర్రి క్రాంతి కుమార్, నీల సుధాకర్, కీర్తి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలి




చెన్న రావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 11(నిజం న్యూస్ )కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 16న నర్సంపేట పట్టణలోని అంబేద్కర్ సెంటర్లో నిర్వహించు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలి అందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు హాజకావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగానీ రాజీరులు కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.25వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పునూతల లింగమూర్తి రాజు ముత్యాలు లక్ష్మారెడ్డి సునీల్ తదితరులు పాల్గొన్నారు

## ఫోటోలోని వ్యక్తి కనిపిస్తే వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వండి



రామగుండం సెప్టెంబర్ 11, నిజం న్యూస్. ఫోటోలోని వ్యక్తిని జక్కిని రాజశేఖర్,తండ్రి సమ్మయ్య,55 సంవత్సరంలు, కులము,పద్మశాలి ఎల్బీనగర్,గోదావరిఖని, నివాసుడు.ఆర్థిక ఇబ్బందులతో మరియు వ్యాపారంలో నష్టాలు రావడంతో తేదీ, 20.8.2024 రోజున ఉదయం 11గంటలకు ఎల్బీనగర్ గోదావరిఖనిలోని,ఇంటి నుండి వెళ్లిపోయి,ఇప్పటి వరకు తిరిగి రాలేదు. రాజశేఖర్ కోసం చుట్టుపక్కల మరియు బంధువుల ఇళ్ళలో వెతికిన ఆచూకీ లభించలేదు.ఇట్టి వ్యక్తి ఆచూకీ లభించినచో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కి, తెలుపగలరు.ఫోన్ నెంబర్: 8712656516 కు తెలుపగలరు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గోదావరిఖని వన్ టౌన్.

## మానుకోట పట్టణంలో ఈ నెల 16న గణేష్ నిమజ్జనం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11,( నిజం న్యూస్) మహబూబాబాద్ పట్టణంలో 16న గణేష్ నిమజ్జనం సందర్భంగా బుధవారం నిజాం చెరువును పరిశీలించి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేయుటకు అధికారులకు సూచనలు చేసిన,ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ,మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ ,ఎమ్మార్వో భగవాన్ రెడ్డి , డి ఈ ఉపేందర్ , ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్దన్ , వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు , కో అప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్ , ఏ ఈ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హాతి రాం నాయక్ చే నవరాత్రుల సందర్భంగా విరాళాలు



గార్ల, సెప్టెంబర్ 11, నిజం న్యూస్:- మండల కేంద్రమైన గార్ల పట్టణంలోని సుమారు 31 వినాయకుని విగ్రహాల నవరాత్రుల కార్యక్రమాలకు, గార్ల మండల కాంగ్రెస్ నాయకులు వినాయకుని భక్తుడు బానోతు హాథిరాం నాయక్ ఆధ్వర్యంలో, మరియు ఫ్రెండ్స్ యూత్ నాయకత్వనా, సెప్టెంబర్ 11 న హిందువులు మైనార్టీలు సమైక్యంగా, భిన్నత్వంలో ఏకత్వమని, కలిసి సుమారు 40 మంది చే, గార్ల లోని వినాయకుని విగ్రహాలకు 25 కేజీల బియ్యం మరియు మూడు వేల రూపాయల నగదు అందజేసి నారు. ఈ విధంగా నవరాత్రుల సందర్భంగా హాథిరామ్ నాయక్,గార్ల, పట్టణంలోని విగ్రహాలన్నీటికి తన వంతు సహాయ సహకారాలు అందించినందుకు భక్తులందరూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల ప్రముఖులు యువకులు, గుండా వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ వెంకట్ లాల్ మాజీ జెడ్పిటిసి ఝాన్సీ, శంషాబాద్ బేగం తాళ్లపల్లి కృష్ణ పుల్లూరు వెంకటరెడ్డి రావూరి వెంకట్రామయ్య ఆళ్ల సాంబశివ రావు,రహీం, షబ్బీరు, సద్దాం, సలీం, తదితరులు పెద్ద ఎత్తున ఉత్సాహంతో పాల్గొన్నారు.

## గూగుల్ మీట్ సమీక్ష నిర్వహించిన జిల్లా వైద్యాధికారి



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: జిల్లా వ్యాప్తంగా ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .అప్పయ్య ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలవైద్యాధికారులకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు 500 గ్రామాలకు గాను 445 గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింది . మిగిలిన గ్రామాల్లో వైద్య శిబిరాలను ,రెండు రోజుల లో కంప్లీట్ చేయాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలవైద్యాధికారులకు చెప్పారు.ఈ సమీక్ష సమావేశంలో ఇతర ఆరోగ్య కార్యక్రమాలైనా గర్భిణీ స్త్రీల నమోదును జిల్లా లక్ష్యాన్ని 100కు 100 శాతం నమోదు చేయాలని ఆరోగ్య కార్యకర్తలకు ఆదేశించారు. అటు తర్వాత వ్యాధి నిరోధక కార్యక్రమ సమీక్షలో, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డ్యూలిస్టును పోర్టల్ లో నమోదు చేయగా, కొంత మిగిలి ఉన్న డ్యూ లిస్టును,రాయిని గూడెం ,వాజేడు ఆరోగ్య కేంద్రాలు, పోర్టల్ లో తొందరగా నమోదుచేయాలని ఆదేశించారు.

## గూడు కోల్పోయిన ప్రతి ఒక్క నిరుపేద వరద బాధితులకు వారి కుటుంబాలకు అండగా ఉంటాం

### - మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్, మురళి నాయక్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11,( నిజం న్యూస్)మహబూబాబాద్ మండల కేంద్రంలోని ఉమ్మడి గ్రామపంచాయతీ అయినటువంటి మల్యాల గ్రామంలోని పలు, చౌక్ల తండా, మిగ్య తండా,తండాలను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ విస్తృతంగా పర్యటించారు. భారీ వర్షాల వల్లవరదప్రవాహానికికొట్టుకపోయినటువంటి రైతుల పొలాలను, ఇళ్లను తెగిపోయినటువంటి చెరువు కట్టలను వాగులను క్షుణ్ణంగా పర్యవేక్షించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ, వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ తక్షణమే చర్యలు చేపట్టాలని ఈ మల్యాల ఉమ్మడి గ్రామపంచాయతీలో తండాలలో అధికంగా వర్షాల వల్ల వర్గ ప్రవాహానికి భారీగా ఇల్లు కూలిపోయి నిరుపేద కుటుంబాలు రోడ్డున పడ్డాయని తక్షణమే వారిని ఆదుకోవాలని అన్నారు, ఈ భారీ వర్షాల వల్ల ఇల్లు కూలిపోయినటువంటి ప్రజలకు వెంటనే ఇందిరమ్మ ఇల్లులను తర్వాత గతిలోనే మంజూరు చేపించి వారికి ఐదు లక్షలతో కట్టిస్తామని భరోసానిచ్చారు. అదేవిధంగా గ్రామ సెక్రటరీలతో మాట్లాడుతూ ఈ యొక్క గ్రామంలో భారీగా నష్టపోయినటువంటి పొలానికి ఎకరానికి 5000 చొప్పున ఇస్తామన్నారు అదే విధంగా ఆస్తి నష్టం జరిగిన వారికి ఇందిరమ్మ ఇల్లులను మంజూరు చేస్తామన్నారు, గొర్లు గాని చనిపోతే 5000 రూపాయలను అలాగే బర్లు ఆవులు చనిపోతే, 50వేల రూపాయలను, ఇసుక దిబ్బలతో పూర్తిగా నష్టపోయిన రైతుకు అధిక మొత్తంలోఆదుకుంటామన్నారు ఎవ్వరు అధైర్యపడవద్దని అందరికీ అండగా ఉంటానని, నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున తక్షణమేనష్టపరిహారాన్నిచెల్లిస్తామన్నారుఈకార్యక్రమంలోమహబూబాబాద్ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు వివిధ తండాల గ్రామ పార్టీ నాయకులు యూత్ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పార్టీ శ్రేయోభిలాషులు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్ని ధర్మారం, సీతారాం తండా లో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు ల సందర్శన

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్, కీటక జనిత ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్11,(నిజం న్యూస్)బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ కీటక జనిత ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడున్న రోగులకు సీజనల్ వ్యాధులు మీద అవగాహన కల్పిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, అంటూ వ్యాధులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే వరద ముంపు ప్రాంతాలు సీతారాం తండా, బాలిని ధర్మారం మెడికల్ క్యాంపులను సందర్శించి అక్కడున్న సిబ్బందికి ప్రతి ఇంటిని సందర్శించి జ్వర సర్వే చేస్తూ, ఎవరికైనా జ్వరము ఉన్నట్లయితే మలేరియా, డెంగ్యూ, ఆర్డిటి కిట్లతో రక్తపరీక్ష చేసి మందులు ఇవ్వాలని, ఈ ప్రాంతాలలో దోమలు ప్రబలకుండా, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా, రాకుండా టీమోపాస్, పైరిత్రం స్ప్రే త్రాగునీటి వనరులను క్లోరినేషన్ చేయించాలని సూచనలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ప్రతి మండలానికి ఐదు లీటర్ల మలాథిన్, ఐదు లీటర్ల థీమోపాస్ పంపిణీ చేయాలని ఎన్ సి బి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ ఆదేశించడం జరిగినది. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా ప్రతి గ్రామాలలో తండాలలో అంటు వ్యాధులు ప్రబలకుండా కీటక జనిత వ్యాధులు సంభవించకుండా స్ప్రే ఫాగింగ్ చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి, జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ ఒబిలిశెట్టి రామకృష్ణ, ఎం ఎల్ హెచ్ పి అఖిల, సిస్టర్ రాములమ్మ , ఆశలు పాల్గొన్నారు.

## తొర్రూరు దేవాదాయ భూముల అక్రమనపై విచారణ జరిపించాలి

### - సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్.
### - ప్రజావాణి వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కి వినతి.



తొర్రూరు సెప్టెంబర్ 11(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో ఉన్న దేవాదాయ భూములు ఆక్రమణకు గురయ్యాయని వీటిపై విచారణ జరిపించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోతు సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హైదరాబాదులోని ప్రజావాణిలో తొర్రూరులోని దేవాదాయ భూముల అన్యాక్రాంతం పై విచారణ జరిపించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డులో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూములు సర్వేనెంబర్ 130 లో గల 6 ఎకరాలు గల ఎండోమెంట్ భూములో కొంత ఆక్రమణకు గురైందని.. ఆక్రమణదారులకు తొర్రూరు మున్సిపల్ శాఖ నిర్మాణాల కోసం పర్మిషన్లు ఇస్తూ ఆక్రమణదారులను ప్రోత్సహించడమేమిటని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో దసరా ఉత్సవాలు జరుపుతున్న కమిటీ ఎండోమెంట్ స్థలంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను నిధులు కావాలని విన్నవించగా ఎర్రబెల్లి దయాకర్ రావు ఎమ్మెల్యే నిధులనుండి సహకారం అందిస్తే కొంతమేర గోడ ఏర్పాటు చేయడం జరిగిందని దానితో కొంత ఆక్రమణకు గురికాకుండా కాపాడడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే స్పందించి ఈ విషయంపై తగు విచారణ జరిపించి ఎండోమెంట్ భూములలో చుట్టూ బౌండరీస్ ఏర్పాటు చేస్తే ఆక్రమణకు గురికాకుండా ఉంటుందని అన్నారు. అసలు ఎండోమెంట్ భూమి ఎంతో దాని బౌండరీస్ ఏర్పాటు చేసి ఆక్రమించిన ఆక్రమణదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## గణేష్ నిమజ్జన, శోభయాత్ర,ట్రాఫిక్ రూట్ ఏర్పాట్లపై సీపీ పరిశీలన



రామగుండం సెప్టెంబర్ 11,నిజం న్యూస్. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని,రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.ఐజి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్, రామగుండం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్,తో కలిసి పరిశీలన జరిపారు. వినాయక నిమజ్జనం గోదావరి వంతెనపై నుంచి జరుగనున్నదని కావున సిబ్బంది,బందోబస్త్ ఏర్పాట్లు,మంచినీటి వసతి,గజ ఈతగాళ్లు,లైటింగ్ వంటి సౌకర్యాలు గురించి,రామగుండం పారిశ్రామిక ప్రాంతంతో పాటు మంచిర్యాల జిల్లాలోని శ్రీరాంపూర్, రామకృష్ణాపూర్,జైపూర్ ప్రాంతాల నుంచి కూడా నిమజ్జనానికి గణనాథులు రానున్న దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బంది కలగా కుండా నిమజ్జనం కు వచ్చే వాహనాల రూట్ మరియు వాటి ట్రాఫిక్ మళ్ళింపు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.నిమజ్జనంకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రత చర్యలతో నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సీపీ వెంట అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, గోదావరిఖని ఏసీపీ రమేష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,గోదావరి టు టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, శ్రీరాంపూర్ సిఐ మోహన్,రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,సింగరేణి అధికారులు, మున్సిపల్,రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థకు చేరిన మహబూబాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కూల్చి నూతన భవనాన్ని తక్షణమే నిర్మించాలి

### - ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11,( నిజం న్యూస్)ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివిన ప్రముఖ వ్యక్తులు, ఉన్నత స్థాయికి ఎదిగిన క్రీడాకారులు,ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖ వ్యాపారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, న్యాయవాధులు, ఇంజనీర్ లు, అత్యున్నత స్థాయిలో ఉన్న అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఎందరును ఉన్నత స్థాయిలో ఉంచిన మహబూబాబాద్ భవనం శిథిలావస్థకు చేరిన%శీ%దున దానిని కూల్చి నూతన భవనాన్ని తక్షణమే నిర్మించాలని సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. బుధవారం బిగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సూర్య ప్రకాష్ మాట్లాడారు, వాకర్స్, బిగ్ టీవీ ప్రత్యక్షప్రసారమునకుహాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించిన ఉపాధ్యాయ సంఘం టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మైస శ్రీనివాసులు కి ధన్యవాదాలు.

## ట్రైబల్ వెల్ఫేర్ ఆర్ సి ఓ ఆపీసు మహబూబాబాద్ లోనే కొనసాగించాలి

### - ములుగు తరలించాలనే ఆలోచనను వెనక్కి తీసుకోవాలి
### - కేలోతు సాయికుమార్, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11,( నిజం న్యూస్)మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో 3 జిల్లాల పరిధి ట్రైబల్ రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయం ను మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలోనే కొనసాగించాలని టీజీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కేలోత్ సాయికుమార్ నాయక్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో ఎప్పటి నుండో కొనసాగుతున్న ఆర్ సి ఓ కార్యాలయం ములుగు జిల్లాకు తరలించాలని కొంత మంది ప్రభుత్వ మంత్రి అండదండలతో కుట్ర చేస్తున్నారని , తక్షణమే ఆ ఆలోచనను వెనక్కి తీసుకోవాలి అని సాయి కూమర్ నాయక్ అన్నారు.ఇప్పటికే ఐటిడిఏ ఆపీసు ములుగు దగ్గర్లో ఏటూరునాగారం లో వుందని,మళ్ళీ ఆర్ సి ఓ ఆపిసును ములుగు తరలించడం అంటే మహబూబాబాద్ జిల్లా ప్రాంత వాసులకు అన్యాయం చేయడమే అని ధ్వజమెత్తారు. మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో కచ్చితంగా వుండాల్సిందే అని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు

## ప్రభుత్వ ఉద్యోగీ బెదిరించిన తీరుపై ఖండించిన ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్



చెన్న రావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 11(నిజం న్యూస్ )ములుగు జిల్లా డిపార్ట్మెంట్ ఇరిగేషన్ సీఎండి ప్రభుత్వ ఉద్యోగి విలేకరులపై ఆర్టిఐ కార్యకర్తలపై మాట్లాడిన తీరు వాడు వీడు బిడ్డ ఒక ప్రభుత్వ ఉద్యోగి వెంటనే అరెస్టు చేస్తాను అని భయభ్రాంతులకు మాట్లాడిన తీరుపై అతని లాంగ్వేజ్ పై తీవ్రంగా ఖండిస్తూ తను ఓ కిందిస్థాయి ఉద్యోగాన్ని మరిచి కలెక్టర్ గారి పేరు చెప్పుతు ఆర్డర్ పాస్ చేస్తే కలెక్టర్ గారు వెంటనే స్పందించినట్లు తనకింద కలెక్టర్ కార్యాలయం ఉన్నట్లు అతని మాటల తీరు ఒక ప్రభుత్వ ఉద్యోగి కలెక్టర్ కార్యాలయంలోకి వస్తే తిరిగి వెళ్ళరు అంటూ తను వార్నింగ్ ఇస్తూ మాట్లాడిన తీరు క్రమశిక్షణ చర్యలు హద్దు మేరీ ప్రవర్తిస్తే .స్వేచ్ఛ భంగం కలిగించిన హక్కుల భంగం కలిగించిన వారిపై చట్టపరమైన శాఖ పరమైన చర్యలు తీసుకోక తప్పదు ఇది ఇలా ఉండగా మరో ఇరిగేషన్ అధికారి చేలకల పెళ్లి నరసింహస్వామి ఒక విలేఖరి అయినా గిరిజన బిడ్డ అమృత్ నాయక్ తో మాట్లాడిన తీరు సోషల్ మీడియాలో రికార్డ్ వైరల్ అయిన విషయంపై జెసిబి సాయంతో తన ఇల్లు కూలగొడతా పెట్రోల్ పోసి అంటిస్తా అంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ఆ ప్రభుత్వ ఉద్యోగిపై వెంటనే పై అధికారులు చట్టపరమైన క్రమశిక్షణ తీసుకొని ఏ ప్రభుత్వ ఉద్యోగునై న తన ఆస్తులను గాని తన ఉద్యోగరీత్యా ఉద్యోగం ఎలా వచ్చిందో ప్రశ్నించే హక్కు కల్పించిన మన రాజ్యాంగాన్ని మరిచి మాట్లాడుతున్న అధికారులు .సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవచ్చని ఒక ప్రభుత్వ అధికారులకు అవగాహన లేకపోవడం వారు మాట్లాడిన తీరుపై తీవ్రంగా ఖండిస్తూ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఆర్టిఐ కార్యకర్తల పైన విలేకరి మిత్రుల పైన మాట్లాడిన తీరును క్షమాపణ చెప్పాలి లేకుంటే రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యాలయం కు 1000 మంది ఆర్టిఐ కార్యకర్తలతో సమాచారాన్ని ఒకేసారి అడిగి ఈ విషయాన్ని హైకోర్టులో లోకాయుక్తలో పిటిషన్ దాఖలు చేసి ఆ ప్రభుత్వ ఉద్యోగి గతంలో అవినీతి పాల్పడ్డ విషయాన్ని బహిర్గతం చేసి విధులనుండి తొలగించి ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుంది...ప్రభుత్వ ఉద్యోగి అవినీతి పాల్పడ్డ విషయాన్ని బహిర్గతం చేయడానికి నిన్న 10/9/2024 తేదీన ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వరంగల్ సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి,నర్సంపేట ఇంచార్జ్ జాటోత్ యాకుబ్,దుగ్గొండి మండల అధ్యక్షుడు అమరేందర్,చెన్నారావుపేట అధ్యక్షుడు గోపి శ్రీనివాస్ రెడ్డి,మామిండ్ల రమేష్,శివకుమార్,రాజు ఆర్టిఐ 2005 ద్వారా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు,కోరిన పూర్తి సమాచారాన్ని ఇచ్చి వచ్చిన సాక్షాలతో విధులనుండి తొలగించి,ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుంది.

# సోమల రాజు ఫౌండేషన్ చే జాతీయ సేవా రత్న అవార్డుకు ఎంపికైనా గజ్జెల సుమన్



ఏటూరునాగారం సెప్టెంబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు మరియు యువ నేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు గజ్జెల సుమన్ జాతీయ సేవా రత్న పురస్కారంకు ఎంపికయ్యారు. బెంగుళూరుకు చెందిన సోమల రాజు ఫౌండేషన్ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా మరియు దేశంలోని వివిధ రాష్ట్రాలలో కళా, సాంస్కృతిక మరియు సేవా రంగాలలో కృషి చేస్తున్న వారిని గుర్తించి వివిధ పురస్కారాలను అందజేస్తున్నారు. ఈ సందర్భంగాఏటూరునాగారంకు చెందిన హన్మకొండలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సామాజిక సేవకుడు, బ్లడ్ డోనర్ మరియు మోటివేటర్ మరియు యువనేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు గజ్జెల సుమన్ ను జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఈనెల 14వ తేదీన జరిగే సంస్థ వార్షికోత్సవంలో ప్రధానం చేయనున్నారు. ఈ సందర్భంగా గజ్జెల సుమన్ మాట్లాడుతూ ఈ పురస్కారం అందజేసిన సోమల రాజు ఫౌండేషన్ చైర్మన్ ఎస్ శివరాజ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని చెప్పడం జరిగింది. గజ్జెల సుమన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూనే 18 సార్లు రక్తదానం చేయడంతో పాటు ఎంతో మందిచే రక్తదానం చేయించడం, అనేక అనాధాశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలలో అన్నదానం చేయించడం జరిగింది. కరోనాకాలంలో రోడ్లపై, ఫుట్ పాత్ పై ఉన్న వారికి ఆహార పొట్లాలు అందించడంతో పాటు ఎంతో మందికి నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. మరియు ఎంతోమంది పేదవారికి మరియు అనాధలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల సుమన్ ను పలువురు మిత్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందించారు.

# సార్లు జర మా వార్డు ను పట్టించుకొండి

### - 1వ వార్డ్ లో ఉన్న పిచ్చికుక్కల బెడద నుండి మమ్మల్ని కాపాడాలంటూ స్థానిక వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మున్సిపల్ అధికారులకు మొర



నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్11(నిజం న్యూస్ )నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి.. పిచ్చి కుక్కలు వలన తల్లిదండ్రులు వారి పిల్లలను బయటికి పంపాలంటే భయాందోళనకు గురవుతున్నారు.. అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవించాల్సిన అవసరం నర్సంపేట పట్టణంలోని 1వ వార్డులో నెలకొంది.కుక్కలు మరియు పందులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కానీ మూడు నెలల క్రితమే కుక్కలను పట్టడం జరిగింది..అని మున్సిపల్ బిల్లులో 5 లక్షల రూపాయలు పెట్టుకోవడం జరిగింది..1వ వార్డులో మాత్రం ఒక పిచ్చికుక్కని పట్టుకున్న దాఖలాలు మాత్రం లేదు.ఈ పిచ్చికుక్కల బెడద నుండి మమ్మల్ని కాపాడాలంటూ స్థానిక ప్రజలు మొరపెట్టుకోవడం జరుగుతుంది.. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి వార్డులో ఉన్న సమస్యల పట్ల దృష్టిసారించాలని కోరుతున్నా అని 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం తెలిపారు.

# మధ్యాహ్నా భోజనశాల కట్టించిన డా. దేవేందర్ రెడ్డి



లోకేశ్వరం, సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం ) లోకేశ్వరం మండలంలోని బామ్ని కే గ్రామంలోగల ప్రాథమిక పాఠశాలకు డా. దేవేందర్ రెడ్డి మధ్యాహ్న భోజనశాలకు దాతగా నిలిచారు. బామ్ని ప్రాథమిక పాఠశాలకు ఈ సంవత్సరం బదిలీపై బర్ల చిన్నయ్య టీచర్ వచ్చారు. ఆయన వచ్చినప్పుడు స్కూల్లో విద్యార్థుల సంఖ్య ఇద్దరు మాత్రమే పాఠశాల మూతకు వ డ ు త ు ం ద ని అనుకున్నారు. కానీ టీచర్ కృషి వల్ల గ్రామస్తుల ప్రోత్సాహంతో ఇప్పుడు విద్యార్థుల సంఖ్య 24 కు పెరిగింది. పాఠశాలలో అన్ని సౌకర్యాలు బాగానే ఉన్నా తినడానికి విద్యార్థులకు ఇబ్బందిగా ఉంది. ఇది గమనించిన టీచర్ తన మిత్రుడైనటువంటి దేవేందర్ తో ఈ విషయంపై మాట్లాడగ దేవేందర్ రెడ్డి భోజనశాల కట్టించుటకు ముందుకు వచ్చి కట్టించారు. బుధవారం భోజనశాలను డా.దేవేందర్ రెడ్డి ప్రారంభించారు.గణపతి అన్న ప్రసాదం కోసం 5 వేల రూపాయలు విరాళం ఇచ్చారు. ఆయనకు విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. లోకేశ్వరం మండల ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న దేవేందర్ రెడ్డికి గ్రామ ప్రజలు రుణపడి ఉంటామని అన్నారు.ఆయనకు గ్రామస్తులు, మిత్రులు, గణేష్ యూత్ సభ్యులు అందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్ర కాంత్, మండల నాయకులు శ్యాంసుందర్, మండల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి నిమర్జనం



లోకేశ్వరం, సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని బామ్ని కె గ్రామంలో బుధవారం గణపతి నిమర్జనాన్ని ఘనంగా నిర్వహించారు. నిమర్జనానికి ఒకరోజు ముందు రాత్రి నుండి భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం లడ్డు వేలంపాట నిర్వహించారు. లడ్డు వేలం పాటలో వీడిసి గణపతి వద్ద మేకల సుధీర్ 2600 రూపాయలకు, శ్రీకృష్ణ యాదవ్ యూత్ గణపతి వద్ద శాపురం రాజు 7600 రూపాయలకు లడ్డూను సొంతం చేస్తున్నారు.ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారం డబ్బు చప్పులతో, భజన కార్యక్రమంలో చిన్నారులు, యువకులు పెద్దలు నృత్యాలు చేస్తూ గణపతి నిమర్జనాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఆదర్శప్రాయుడు మార్వాడి గంగరాజు సార్



ముస్తాబాద్, సెప్టెంబర్ 11(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గౌతమ్ బుద్ధ నేషనల్ అవార్డు గ్రహీత, బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగరాజు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ అందరికి ఆదర్శప్రాయుడిగా నిలుస్తున్నారు. ఇటు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే పలు సామజిక కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు. మనము చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలని ఒక మంచి ఆలోచనతోనే 2015లో పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాల నిర్మాణం చేసినప్పటి నుండి ఆ పాఠశాలలో చదువుకొని ఇతర జిల్లాలలో, రాష్ట్రాలలో ఉద్యోగం చేసే, పదవీ విరమణ చేసిన 130 మంది ఉద్యోగుల్ని సమీకరించి కొండాపూర్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ను ఏర్పాటుచేసి స్వచ్ఛందంగా పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్క ఉద్యోగి, రిటైర్డ్ ఉద్యోగుల ద్వారా దాదాపు ఐదు లక్షల రూపాయలు పోగుచేసి స్కూలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములను చేసి వచ్చిన డబ్బులతోనే శిథిలావస్థలో ఉన్న పాత బిల్డింగులు ,గూనె పెంకులతో ఉన్న రూములను తీసివేసి రేకుల షెడ్డు నిర్మాణం చేయించి, విద్యార్థులకు బిల్డింగ్ లేని కొరతను తీర్చారు.బోర్ వేయించి అన్ని విధాలుగా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములయ్యారు.సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం కోసం పెద్ద స్టేజిని నిర్మాణం చేశారు.అదేవిధంగా గ్రామ నడిబొడ్డులో నిరుపయోగంగా ఉన్న బస్సు షెల్టర్ ను మహాత్మ జ్యోతిబాపూలే గ్రంథాలయంగా తయారుచేసి ఎంతోమంది విద్యార్థులు చదువుకోవడానికి కృషిచేసారు . వేసవికాలంలో అంబేద్కర్ నగర్ లో నీటి సమస్య తీర్చడానికి సొంత ఖర్చులతోనే బోర్ వేయించి గ్రామస్తుల దాహార్తిని తీర్చి గ్రామంలో ఆదర్శవాదిగా నిలిచారు.గ్రామంలోని బీసీ కాలనీలో నూతన పంపు మోటార్ను వితరణ చేసి బీసీ కాలనీలోని ప్రజల యొక్క దాహం తీర్చినటువంటి దాత. ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు హాస్పిటల్లో తనకు తోచినంత ఆర్థిక సహాయం చేసి తన సామాజిక బాధ్యతను చాటుకున్న వ్యక్తి గంగరాజు సార్.గ్రామస్తులకి వైకుంఠ రథం తయారుచేపించే కార్యక్రమంలో భాగంగా పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి తన వంతు బాధ్యతను నెరవేర్చారు. ఈ విధంగా కీర్తిశేషులు అయినా వారి తల్లిదండ్రులు మార్వాడి బొత్త వెంకటయ్య – మార్వాడి బొత్త నరసవ్వ గార్ల పేర్ల మీద పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ శ్రేణిలో నిలుస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నగదు పురస్కారంతోపాటు, మెమొంటో శాలువాతో ప్రతి సంవత్సరము సన్మానిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఈ విధంగా గ్రామంలో అన్ని విధాలుగా తన వంతు ఆర్థిక సహాయం చేస్తూ తన సలహాలు సూచనలతో గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న సామాజిక పరివర్తన ఉద్యమకారుడు మార్వాడి గంగరాజు గారు.కులమత బేధాలు పక్కనపెట్టి ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఆపదలో సంపదలో భాగస్వాములై విద్యార్థులకు, గ్రామస్తులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. గ్రామంలోని యువతను ప్రోత్సహించడానికి క్రీడారంగంలో ముందుకు రావడానికి క్రీడా సామాగ్రిని వితరణ చేసి వారితో పాటు క్రీడల్లో భాగస్వాములు అవుతున్నారు. విద్యారంగంలో ఉన్నత ఫలితాలు సాధించడానికి నూతనంగా ఉద్యోగం సంపాదించిన యువతను సన్మానం చేస్తూ ప్రోత్సహిస్తూన్నారు.అందరితో కలివిడిగా ఉంటూ గ్రామంలో బహుజన మహాపురుషుల విగ్రహాలు ఏర్పాటు చేయడంలో తన వంతు పాత్రను నిర్వర్తించి, మహాపురుషుల జయంతి వర్ధంతుల ద్వారా యువకులను , ప్రజలను చైతన్య పరుస్తూ తమ సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నారు. ఇటు సామాజిక కార్యకర్తగా, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా స్వగ్రామంలోనే ఉంటూ విద్యార్థులను ,యువకులను సన్మార్గంగా ఉంచడానికి తమవంత పాత్రను నిర్వర్తిస్తూ గ్రామస్తుల మన్ననలను పొందుతున్న ఉపాధ్యాయ సంఘనేత మార్వాడి గంగరాజు గారు. ఇలా ఎన్నో కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ గ్రామంలో అందరితో కలిసిపోతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

# అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదానం

ఏటూరునాగారం సెప్టెంబర్11 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం ఫారెస్ట్ డివిజన్ పరది లో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా అమరవీరులనుస్మరించుకుంటూ, ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సహకారం తో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అధితిగా విచ్చేసిన ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రమేష్ వచ్చి రక్తదానం చేసి, ఆరోగ్యం గా ప్రతి ఒక్కరు రక్తదానం చెయ్యాలని, రక్తదానం చేయటం అంటే ప్రాణదానం చేయటమే అని అన్నారు. కార్యక్రమం అనంతరం రక్తదానం చేసిన రక్తదాతలకు అందరికి పండ్లు, సర్టిఫికెట్ లు అందచేసినారు. ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లు అబ్దుల్ రెహమాన్, షకీల్ పాషా, చంద్రమౌళి, బాలరాజు, మాళవి షీతల్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ లు నరేందర్, అప్సరన్నిసా, కొటేశ్వర్, శోభన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ లు, బీట్ ఆఫీసర్ లు, బేస్ క్యాంప్ సిబంది పాల్గొన్నారు.ఏటూరునాగారం బ్లడ్ డోనర్స్ సయ్యద్ వహీద్, మెరుగు హరీష్, ఖాజా పాషా,గండపల్లి సుకేష్, మహమ్మద్ మున్నా, నాగవత్ కిరణ్, ఖలీల్, అఖిల్ యాదవ్, సాయి, అందెకర్ నగేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శివకేశవ ఆలయంలో సామూహిక గణపతి పూజల నిర్వహణ

### - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



మహదేవపూర్ భూపాలపల్లి సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం న్యూస్) మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో, శ్రీ శివ కేశవ హనుమాన్ దేవాలయంలో, ఈరోజు గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దేవాలయంలో, సామూహిక గణపతి పూజలు, మరియు కుంకుమార్చన పూజలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. పూజల అనంతరం ఆలయ అర్చకులు సత్యనారాయణ తీర్థప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సత్యనారాయణతో పాటు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారుల,సిబ్బంది సంక్షేమనికి అధిక ప్రాధాన్యత

### - సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనియం
### - ఒక్క సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం
### - త్వరలో నూతన జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభించి జిల్లా ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు కృషి
### - ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్





వేములవాడ, సెప్టెంబర్ 11(నిజం చెపుతాం)వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పునరుద్ధరించిన పోలీస్ గెస్ట్ హౌస్,మహాలక్ష్మి వీధి నుండి కేజీవిబి వరకు ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు లను జిల్లా ఎస్పీ తో కలసి ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ప్రారంభించారు ..సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తోట రాజును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ,ప్రభుత్వ విప్ శ్రీనివాస్ లు అభినందించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూపోలీస్ శాఖ ద్వార జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూనే, యువత ను సన్మార్గంలో నడిపించుటకు ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు చేపడుతు ముందుకు సాగడం అభినందనియం అని,గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఉన్నా పోలీసింగ్ లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రస్తుతం పోలీసు శాఖలో అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానం అందిపుచ్చుకొని నేరాల నియంత్రణలో ముందుకు సాగుతున్నారన్నారు.వేములవాడ పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని,ఒక్క సీసీ కెమెరా 100 మందికి పోలీస్ లతో సమానమని,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం అన్నారు.దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయనికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల రద్దీ నేపథ్యంలో వారి భద్రత దృష్టిలో ఉంచుకొని వేములవాడ పట్టణంలో మోడ్రన్ పోలీస్ స్టేషన్ మరియు అదనపు సిబ్బంది కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లడం జరిగిందని,అదేవిధంగా వేములవాడ పట్టణ పరిధిలో పెరిన ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ అందుబాటులోకి తీసుకరావడం జరుగుతుందన్నారు.జిల్లా ప్రజలకు సత్వర సేవలు అందించడానికి జిల్లా కేంద్రంలో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం త్వరలోనే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడానికి నిక్కచ్చిగా ఉందని ఇప్పటికే జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తుందని, గంజాయి కి అలవాటు పడిన వారిని సన్మార్గంలో నడిపించేందుకు జిల్లా కేద్రంలో డి ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని,గ్రామాల్లో ఉన్న యువత తో మమేకం అవుతూ చెడు మార్గాలవైపు వెళ్లకుండా ఆవాహన కల్పించాలన్నారు.గతంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని,అంతే కాక ప్రతి నెల మండల స్థాయిలో జాబ్ మేళలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు... జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూశాంతి భద్రతల పర్యవేక్షణలో 24/7 విధులు నిర్వహించే సిబ్బందికి విశ్రాంతి ఎంతో అవసరం అని దానికి అనుగుణంగా వేములవాడ పట్టణ పరిధిలో సిబ్బంది కోసం విశ్రాంతి గదులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలీస్ సిబ్బందికి ఆరోగ్యం,సంక్షేమం విషయంలో అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించగలరన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్.ఐ లు మారుతి, రమేష్, అంజయ్య,ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయి అభివృద్ధి చేస్తా:-ఎమ్మెల్యే మెగా రెడ్డి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 36 కోట్ల రూపాయలతో పెద్దమందడి రోడ్డుకు త్వరలోనే పనులు ప్రారంభం.పదేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కంటే కేవలం రెండేళ్లలో అంతకంటే మంచి అభివృద్ధి చేసి చూపిస్తానని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారుబుధవారం పెద్దమందడి మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై 22 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను గుర్తించి వారికి 16500 రూపాయలను అందజేస్తుందనీ ఇండ్లు దెబ్బతిన్న బాధితులు వారి వివరాలను తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రుణమాఫీ అందని రైతులు ఆందోళన చెందకూడదని ప్రతి ఒక్కరికి అరుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో సద్గుణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులను వేగవంతం చేయండి డిప్యూటీ కమిషనర్ శశిరేఖ



గండిపేట్, సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం): అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిహెచ్ఎంసి కార్వాన్ సర్కిల్ 13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ ఆదేశించారు. కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని నానాల్ నగర్ ఆంధ్ర ఫ్లోర్ మిల్ వద్ద ఇటీవలే మరమ్మతుల కారణంగా రోడ్డు పనులు ఆలస్యం అయ్యాయి. అయితే ముందుగా డ్రైనేజీ పనులను చేపట్టిన తర్వాతనే నూతనంగా రోడ్డు వేయాలని ఇంజనీరింగ్ విభాగం ఈఈ వెంకట శేషయ్య ను ఆదేశించారు. అయితే డేనేజీ పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని జలమండలి మేనేజర్ రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ ఏ ఎం హెచ్ ఓ మహమ్మద్ ఇర్షాద్ ఇక్బాల్, అర్టికల్చర్ అధికారి వెంకట్ నారాయణ తో పాటు జిహెచ్ఎంసి సిబ్బంది, స్థానిక కోవెల రంగనాథ్ స్వామి ఆలయ కమిటీ సభ్యులు జనార్ధన్, జగన్నాథ్, నర్సింగరావు పాల్గొన్నారు.

# బింగి ప్రో మినీ థియేటర్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యేబండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11, ( నిజం న్యూస్ )ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బింగి ప్రో మినీ థియేటర్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వహకులు బబ్బీ మరియు చందన్ శుభాకాంక్షలు తెలిపారు.వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ కాసం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనా రెడ్డీ

## - భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు



భద్రాచలం సెప్టెంబర్ 11 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంసిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ, 21 సంవత్సరాలు, అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భారతదేశానికి బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారతదేశానికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను మరియు వీసా ఖర్చులకు గాను, రెండు లక్షల రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసి ఉంది.ఇటీవల జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుటకు రెండు లక్షల 50వేల రూపాయలు అవసరమవగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు ఎన్నో వ్యయ ప్రయాసాలు పడి అతనికి సమకూర్చి పంపించడం జరిగింది. ఈసారి సౌత్ ఆఫ్రికా లో జరిగే పోటీల కోసం అవసరమయ్యే రెండు లక్షల రూపాయలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనా రెడ్డి ని కలిసి అభ్యర్థించి నివేదించటం జరిగింది.నీకూ తప్పకుండా ఆర్థిక సాయం చేస్తాము,నువ్వు మాత్రం సౌతాఫ్రికా లో జరగబోయే కామన్ వెల్త్ పవర్ లిఫ్టింగ్ లో తెలంగాణ కు గోల్డ్ మెడల్ తీసుకుని రావాలని శివసేనా రెడ్డి మోడెం వంశీని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) మోడెం వంశీ( ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో యువత ప్రధాన పాత్ర పోషించాలి

## - పట్టణంలో పలు గణేష్ మండపాలను సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు రావులపల్లి. మానే.



భద్రాచలం సెప్టెంబర్ 11 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో వివిధ గణేష్ మండపాలు ఏర్పాటు చేసినబాలయూత్.పవర్.బాయ్స్.సుభాష్ నగర్ యూత్. జగదీష్ కాలనీ యాదవ్ యూత్.ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలనుబిఆర్ఎస్ పార్టీ నియోజవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ లుసందర్శించారు.మండపాల్లో కొలువై ఉన్న విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ .గోసుల శ్రీనివాస్. బాబీ. మారెడ్డి గణేష్. తదితరులు ఉన్నారు.


# బాధిత చిన్నారికి ఆశ్రయ సేవా సొసైటీ చేయూత





బోనకల్: సెప్టెంబర్ 11. నిజం చెపుతాం:ఊపిరి తిత్తుల సంబధిత వ్యాధితో బాధపడుతున్న మంచిర్యాల జిల్లా చెన్నూరు కి చెందిన నాలుగు నెలల చిన్నారికి ఆశ్రయ సేవా సొసైటీ తమ వంతు ఆర్థిక చేయూత గా 12,316రూ "లను. ఈసీఐఎల్ హాస్పిటల్ హైదరాబాద్ నందు చికిత్స పొందుతున్న చిన్నారికి. సంస్థ ప్రధాన సభ్యులు, తగరం రమేష్ అందించడం జరిగింది. రమేష్ మాట్లాడుతూ ఆపద లో ఉన్న వారికి తమ సహాయం ఎల్లప్పుడు ఉంటుంది అని, బాధిత చిన్నారి త్వరగా కోలుకోవాలని. అన్నారు . చిన్నారి బందువు స్రవంతి మాట్లాడుతూ, ఎలాంటి సంబంధం లేకపోయినా ప్రాంతాలు వేరు ఐన కేవలం ఫోను ద్వారా సంస్థ సభ్యులకు సమస్య ను వివరిస్తే, తక్షణమే వారు స్పందించన తీరును ఆమె అభినందించారు. . హైదరాబాద్ వెళ్లి వారిని పరామర్శించి, నగదు ను అందజేసిన తగరం రమేష్ ను సంస్థ సభ్యులు, మిత్రులు అభినందించారు...

# ఏరియా ఆస్పత్రిలో పి.పి.టి.సి.లకు దరఖాస్తుల ఆహ్వానం




భద్రాచలం, సెప్టెంబర్ 11 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పి.పి.టి.సి. కౌన్సిలర్ ఉద్యోగ నియామకం కోసం దరహాస్తులు ఆహ్వానిస్తున్నామని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పి.పి.టి.సి. సెంటర్లో కాంట్రాక్టు ప్రాదిపదికన ఒక పి.పి.టి.సి. కౌన్సిలర్ పోస్ట్ భర్తీ చేస్తామన్నారు. డిగ్రీ/పీ.జి యందు సోషియాలజీ / సైకాలజీ / సోషల్ వర్క్ / అంత్రోపాలజీ / హ్యూమన్ డెవలప్మెంట్ / నర్సింగ్ (కౌన్సెలింగ్ లో మూడు సంవత్సరాల అనుభవం) పూర్తిచేసిన వారు అర్హులన్నారు.అర్హత కలిగి హచ్ ఐ వి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా (పనిదినాలలో) ఏఆర్టీ సెంటర్, రూమ్ నంబరు 39లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. వివరాలకు 9963130775 నెంబర్ ను సంప్రదించాలి అని తెలిపారు.

# రావినూతల టు ప్రొద్దుటూరు రోడ్డు విస్తరణ. నిధులు మంజూరు

## - 26 కోట్లు నిధులు విడుదల చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
## - మండల నాయకుల కృషి ఎనలేనిది
## - కృతజ్ఞతలు తెలిపిన,పి సి సి,పైడిపల్లి కిషోర్ కుమార్



బోనకల్ సెప్టెంబర్ 11 నిజాలు చెపుతాంబోనకల్ మండల%శీ% లోఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రావినూతల నుండి ప్రొద్దుటూరు వెళ్లే రోడ్డు మరమ్మతులు చేయించాలని, ఎన్నోసార్లు గత ప్రభుత్వంలో మంత్రులను విన్నవించగా, అటువైపు చూసిన దాఖలు లేవు, కనీసం నిధులు కూడా మంజూరు చేయలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే. పీసీసీ నెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జడ్పిటిసి సుధీర్ బాబు, చేబోలు వెంకటేశ్వరరావు, కర్నాటి రామకోటేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి, బట్టి విక్రమార్క దృష్టికి సమస్యను తీసుకెళ్లగానే వెంటనే 26 కోట్లు,నిధులు రోడ్డు విస్తరణకు మంజూరు చేసినారు. నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి కి కృతజ్ఞతలు తెలియపరిచారు, విషయం తెలిసిన మండల నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి

## - డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి భద్రయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణిస్తే జీవితంలో తొందరగా స్థిరపడడానికి అవకాశం ఉంటుందని అందరూ ఆ విధంగా ప్రయత్నించాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు బిఎ ప్రథమ సంవత్సరం విద్యార్థి పి. పాండురాజు తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ లో 53 కేజీల విభాగంలో బెంచ్ ప్రెస్ లో ప్రథమ స్థానాన్ని పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థిని కళాశాల అధ్యాపకులు అభినందించడం జరిగింది. ఈనెల 1వ తేదీ మేడ్చల్ జిల్లా బాలానగర్ లో రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ నిర్వహించడం జరిగిందని అందులో బెంచ్ ప్రెస్ లో మన డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రథమ స్థానం సంపాదించడం గర్వకారణమని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి. భద్రయ్య అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత విద్యకు, ఉద్యోగ అవకాశాలకు క్రీడల్లో భాగస్వాములు అయితే ప్రత్యేక రిజర్వేషన్ ద్వారా త్వరగా స్థిరపటానికి అవకాశం ఉంటుందని కాబట్టి విద్యార్థులు అందరూ తమకు నచ్చిన క్రీడల పట్ల ఆసక్తిని ప్రదర్శించి యూనివర్సిటీ గేమ్స్ నందు, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి వివిధ రకాల పోటీలలో భాగస్వాములై విజయం సాధించాలని ఈ సందర్భంగా కోరారు. పారా ఒలంపియాడ్ నేషనల్ పోటీలకు సిద్ధమవుతున్న పి.పాండురాజుకు కళాశాల అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అత్యంత మానసిక ధైర్యంతో వైకల్యం అధికమించి క్రీడల్లో రాణిస్తున్న పాండురాజు మిగిలిన విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పాండురాజుకు జరిగే సన్మానం విద్యార్థులకు ఎంతో ప్రేరణ కలిగిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డి. భద్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాలియా, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ సాంబమూర్తి, రామ తిరుపతి, బూర్గుల సతీష్ , లక్ష్మణ్ మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.


# వరదల సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి తుమ్మల




భద్రాచలం సెప్టెంబర్ 11 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అకాల వర్షాల వలన నష్టం వాటిల్లిన పంటలకు ఇండ్లకు నష్ట పరిహారంఅందించడానికిసంబంధత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన జిల్లా కలెక్టర్కు అందజేయాలని వ్యవసాయ జౌళి శాఖ మార్కెటింగ్ శాఖ మాత్యులుతుమ్మల నాగేశ్వరరావుఅన్నారు.బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వరదల వలన నష్టపోయిన వివిధ రకాల ప్రజల అంశాల గురించి శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాడైపోయిన భవనాలు ఏమైనా ఉంటే వెంటనే ఇంజనీర్ల చేత తనిఖీ చేయించి వాటిని కూల గొట్టాలని, అలాగే పంటలు మునిగితే సైంటిస్టుల చేత రైతులకు సలహాలు సూచనలు అందించి భూసార పరీక్షలు చేయించి అనుకూలమైన పంటలు వేసుకునేలా చూడాలని, పశువులు కోళ్లు మేకలు, గొర్రెలు నష్టం జరిగితే వెంటనే వివరాలు పంపిస్తే వారి అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని అన్నారు. భద్రాచలం డివిజన్లో రోడ్లు ఎక్కడైనా డ్యామేజ్ అయితే టెంపరరీగా రోడ్లు వేయాలని, మొన్నటి వరదలకు 14 గ్రామాలలో రోడ్లు డ్యామేజ్ అయినందున ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్కు పంపించాలని, అన్ని మండలాల్లోని కల్వర్టులు బ్రిడ్జిలు ఫోటోగ్రఫీ చేయించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు వరదలు రాకముందే ముందస్తు సమాచారము ఇంద్రావతి ప్రాణహిత పేరూరు ద్వారా రిపోర్టు తెలుసుకొని వచ్చే ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టాలని అన్నారు. కొత్తగా నిర్మించిన కరకట్ట పూర్తికాగానే పై భాగంలో గాని కింది భాగంలో గాని ఎక్కడ ఇండ్ల నిర్మాణం చేపట్టకూడదని అన్నారు. వరదల సమయంలో గుండాల మండలం నుండి వాజేడు భద్రాచలం వరకు ఎక్కడ మంచినీటి సమస్య రాకూడదని తప్పనిసరిగా మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వరద ముంపు ప్రాంతాల్లోనే కాక అన్ని పీహెచ్సీలలో డాక్టర్లు అందుబాటులో ఉండాలని గర్భిణీ స్త్రీలను ముందుగానే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించి చికిత్సలు చేయించాలని, సరిపడా మందులు ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డులు సిద్ధంగా ఉండాలని అన్నారు. సివిల్ సప్లై ద్వారా అన్ని మండలాలలో బఫర్ స్టాకు సిద్ధంగా ఉంచాలని అందరికీ రేషన్ సరఫరా కావాలని, డీలర్లు ఎవరైనా తప్పు చేస్తే వారిని తొలగించి మహిళా గ్రూపులకు ఆ బాధ్యత అప్పగించాలని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలీసు రెవెన్యూ ఐటీడీఏ మరియు ఇతర శాఖల అధికారులు దుమ్ముగూడెం చర్ల మండలాల్లోని 16 గ్రామాలకు వరద ముంపు అధికంగా ఉన్నందున పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలని ముందుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గిరిజన గ్రామాలలోని పాఠశాలల పట్ల ఐటీడీఏ పీవో ప్రత్యేక బాధ్యత వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఆర్డిఓ దామోదర్ రావు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, సెక్టరల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ మీరే దిక్కు అంటున్న యల్లావుల సీతారాములు దంపతులు

## - విచారణ చేసి న్యాయం చేయండంటు వేడుకోలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంజిల్లా కలెక్టర్ కోర్టులో ఉన్న తమ భూవివాదం కేసును వీలైనంత త్వరగా విచారణ చేసి మాకు న్యాయం చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం, హేమచంద్రాపురంకు చెందిన యల్లావుల సీతారాములు, సీతమ్మ దంపతులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు. యల్లావుల సీతారాములుకు కారుకోండ రెవిన్యూ గ్రామం సర్వే నెం. 264/1/163/ఆ లో 2 ఎకరాలు, ఆయన భార్య యల్లావుల సీతమ్మకు కారుకొండ రెవిన్యూ గ్రామం సర్వే నెం.264/1/5/ఉ లో 1 ఎకరా 2 గుంటులు, సర్వే నెం. 204/1/119/ ఏఏ/1లో 20 గుంటల భూమి ఉండగా అట్టి భూములకు సంబంధించి వారికే తెలంగాణ ప్రభుత్వం వారు పట్టాదారు పాసుపుస్తకాలు జారీచేసింది. కాగా ఆ భూములకు తామే పట్టాదారులమైనప్పటికి, యల్లావుల వెంకటప్రసాద్ (ఇంటిలిజెన్స్ సి.ఐ) యల్లావుల మోహన్రావు, యల్లావుల జగన్మోహన్రావు, యల్లావుల మురళి అనే వాళ్లు తమ పేరిట ఉన్న భూములను అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తుండటంతో కలెక్టర్ కోర్టులో దావా వేశారన్నారు. కానీ యల్లావుల వెంకటప్రసాద్ (ఇంటిలిజెన్స్ సిఐ) తన మనుషులను పంపించి భూములను తమకు అప్పగించాలని, లేకుండా అంతుచూస్తామని బెదిరిస్తున్నారని వృద్ధాప్యంలో ఉన్న తాము అనేకసార్లు కోర్టు చుట్టు తిరగలేక ఇబ్బందులు పడుతున్నామని జిల్లా కలెక్టర్ పెద్ద మనసుతో వృద్ధులమైన తమపై దయచూపి కోర్టు కేసు విచారణ త్వరగా పూర్తిచేసి, న్యాయం చేయాలని యల్లావుల సీతారాములు, సీతమ్మ దంపతులు వేడుకుంటున్నారు.

# ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

## - జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మాలల నిరసన దీక్ష కార్యక్రమం




భద్రాచలం సెప్టెంబర్ 11 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం 10 గంటలకు కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మాలల నిరసన దీక్ష కార్యక్రమం చేయటం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కో కన్వీనర్ దాసరి శేఖర్ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ తక్షణమే రద్దు చేయాలని అలాగే సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలని అన్నారు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ సుప్రీంకోర్టు జడ్జిలు కూడా భయ ఆందోళన గురి చేస్తూ తీర్పు ఇప్పిచ్చాడని సుప్రీంకోర్టు జడ్జిలని చట్టాలను కూడా చేతులు తీసుకోవటం సరికాదని అన్నారు మాల మాదిగల మధ్య చంద్రబాబు నాయుడు చిచ్చు రేపుతున్నాడని ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దళితులు ను విభజించి పాలిస్తున్నారు మాలల పంతం చంద్రబాబు అంతం ఏబిసిడి వర్గీకరణ కుట్టేసేంతవరకు మాలలు పోరాటం చేస్తూనే ఉంటారని దాసరి శేఖర్ అన్నారు ఈ కార్యక్రమంలో మధుసూదన్ రావు దాసరి నాగేశ్వరరావు కూరపాటి రవీందర్ గుండ్ల పరంజ్యోతి రావు మద్దెటి జయ మెరుగు అనసూయ వాసుదేవరా దారా చిరంజీవి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వరదలకు సర్వం కోల్పోయిన ఆర్యవైశ్యులకి బాసటగా దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్టు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 11 (నిజం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీలో ఇటీవల వరదలకు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన ఆర్యవైశ్య సోదరులకు దోసపాటీ రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివ కామేశ్వరి గ్రూప్ డైరక్టర్ దోసపాటి నాగేశ్వరరావు చేయూత అందించారు. సుందరయ్య నగర్ కు చెందిన సుగ్గల పరమేశ్వరీ దూపగుంట్ల గోపాలకృష్ణ నివాసాల్లో భారీగా వరద నీరు చేరి పూర్తి నిరాశ్రయులయ్యారు. వారి దుస్తులు, పరుపులు అన్ని వరద పాలు కాగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వారికి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓక్కొక్కరికి రూ. 5వేల చొప్పున నగదుతో పాటు దుస్తులు అందించి అండగా ఉన్నామని అధైర్య పడద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ బండారు నరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షులు కేశ రాజేంద్రప్రసాద్, ఆర్య వైశ్య మండల అధ్యక్షుడు చిత్తలూరి రమేష్ బాబు, కార్యదర్శి శ్యామ్ ఉన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నేటి యువత ముందుకు రావడం అభినందనీయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబీ సెప్టెంబర్:11బీ(నిజం చెపుతాం)బీకొత్తగూడెంబీ డబ్ల్యూబిజీ యూత్ ఆధ్వర్యంలో రైటర్ బస్తి, గొల్లగూడెంలోని త్రిమాత ఆలయ సమీపంలో నిర్వహిస్తున్న వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా బుధవారం మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పి కంచర్ల చంద్రశేఖర్ రావు, కోనేరు చిన్ని, ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. అన్ని దానాలకంటే అన్నదానం మిన్న అని అన్నారు. అన్నం ప్రబ్రాహ్మ స్వరూపం అని, వేల మందికి ఒక పూట ఆకలి తీర్చే ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాముల కావడం సంతోషంగా ఉందన్నారు. ఇంత పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# డాక్టర్ డి ఎన్ కుమార్ సేవలు.. స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు...




చర్ల సెప్టెంబర్ 11( నిజం న్యూస్ ) ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ డి ఎన్ కుమార్ సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కొనియాడారు. ఇటీవల వరదల్లో సర్వం కోల్పోయిన ఖమ్మం వరద బాధితులకు రాహుల్ విజ్ఞాన్ వ్యవస్థాపకులు ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ దేవ భక్తు ని నిర్మల్ కుమార్ అందించిన లక్ష రూపాయలు చెక్కును ఎమ్మెల్యే తాహసిల్దార్ శ్రీనివాస్ కు బుధవారం రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం లో జరిగిన కార్యక్రమం లో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన చర్లకు డాక్టర్ డి ఎన్ కుమార్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. జన్మభూమి స్ఫూర్తిదాతగా ఆయన అందరికీ మార్గదర్శకులని కొనియాడారు. పట్టణ స్థాయిలో అందే ఆంగ్ల విద్యను అత్యంత మారుమూల చర్ల మండల విద్యార్థులకు అందించాలనే తపనతో రాహుల్ విజ్ఞాన్ విద్యాలయాన్ని ఏర్పాటు చేయటం ఆయన సేవా తత్పరతకు నిదర్శనం అన్నారు. మన్యం ప్రజలకు విద్యా, వైద్య సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు.విద్యాలయం ఉప ప్రధానాచార్యుడు ఎం వి ఎల్ నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయి అభివృద్ధి:-ఎమ్మెల్యే మెగా రెడ్డి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 36 కోట్ల రూపాయలతో పెద్దమందడి రోడ్డుకు త్వరలోనే పనులు ప్రారంభంపదేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కంటే కేవలం రెండేళ్లలో అంతకంటే మంచి అభివృద్ధి చేసి చూపిస్తానని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారుబుధవారం పెద్దమందడి మండలం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై 22 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను గుర్తించి వారికి 16500 రూపాయలను అందజేస్తుందనీ ఇండ్లు దెబ్బతిన్న బాధితులు వారి వివరాలను తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ..రుణమాఫీ అందని రైతులు ఆందోళన చెందకూడదని ప్రతి ఒక్కరికి అరుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో సద్గుణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్డీవో కార్యాలయం నందు భద్రపరిచిన వివి ప్యాట్ లు :-జిల్లా కలెక్టర్ ఆదర్శ





(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 ఆర్డీఓ కార్యాలయం సమావేశ హాల్ ( తాత్కాలిక గోదాం) లో భద్రపరచిన వివి ప్యాట్ లు, కలెక్టరేట్ రూమ్ నెంబర్ 33 లో భద్రపరచిన అదనపు మరియు శిక్షణ నిమిత్తం వాడిన ఈ.వి.యం లను వనపర్తి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్మించిన శాశ్వత ఈ.వి.యం గోదాంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం ఉదయం అదనపు కలక్టర్ (రెవెన్యూ ) యం. నగేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న తాత్కాలిక గోదాం ను తెరచి అందులో ఉన్న వి.వి.ప్యాట్ లను తరలించేందుకు చర్యలు చేపట్టారు. అదేవిధంగా రిపేరులో ఉన్న ఒక కంట్రోల్ యూనిట్, 9 వివి ప్యాట్ లను రిపేరు చేయించే నిమిత్తం హైదరాబాద్ లోని ఈ.సి. ఐ.ఎల్ కు పంపిస్తున్నట్లు తెలియజేశారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు కిషన్ , చాంద్ పాషా, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, పార్టీ ప్రతినిధులు కాంగ్రెస్ నుండి వెనాచారి, బి. జె.పి నుండి బి.కుమారస్వామి, భారస నుండి సయ్యద్ జమీల్ , సి.పి.యం. నుండి పరమేశ్వర చారి, టిడిపి నుండి కే. శంకర్ తదితరులు ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ రావు



(నిజం న్యూస్) వనపర్తి మండలం సెప్టెంబర్ 11 వనపర్తి పట్టణం నందు పోచ రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శారద నగర్ కాలనీ వినాయక నిమజ్జనం సందర్భంగా మరియు పోచ రవీందర్ రెడ్డి చిన్న కుమారుడి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ రావు గారు వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ రావు గారు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోచ రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5000/- ఆర్థిక సాయం.



కల్వకుర్తి కడ్తాల్ సెప్టెంబర్ 11 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కడ్తాల్ మండల కేంద్రంలో ని నిదానకవి రాజయ్య మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఈరోజు ఉదయాన్నే రాజయ్య ఇంటికి చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాజయ్య మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తదుపరి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాజయ్య కుటుంబ సభ్యులకు రూ.5000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, రైతు సమితి సభ్యులు మంగళపల్లి నరసింహ, నాయకులు బోసు, వెంకటేష్,యాదగిరి,నరసింహ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ చేసేటప్పుడు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ విధి విధానాలను తూ.చ తప్పకుండా అనుసరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 జిల్లాలో భూసేకరణ చేసేటప్పుడు రెవెన్యూ అధికారులకు ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా భూసేకరణ చేసేటప్పుడు అనుసరించాల్సిన విధి విధానాలను పునఃశ్చరణ చేసుకొని సందేహాలు నివృత్తి చేసుకునేందుకు అనుభవజ్ఞులైన రిటైర్డు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోహర్ ద్వారా రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇప్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని ఎన్. ఐ.సి హాల్లో జిల్లా భూసేకరణ ప్రతేక అధికారి, ఆర్డీఓ వారి సిబ్బంది, తహశీల్దార్లకు రిటైర్డు అధికారి మనోహర్ భూసేకరణ పై ప్రజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. వివిధ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతుంటాయి, కోర్టు చిక్కుల్లో పడతారు అందువల్ల ప్రభుత్వ విధి విధానాలను తూ.చ తప్పకుండా అమలు చేయడం పై అవగాహన కల్పించారు. పి.ఎన్, పి.డి, అవార్డులు పాస్ చేసేటప్పుడు 2013, 2017 యాక్టు తో పాటు ప్రభుత్వ ఉత్తర్వులు, మేమో లు తప్పకుండా అనుసరించాలని మనోహర్ రెవెన్యూ అధికారులను వివరించారు. అనంతరం కలక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టులు, రోడ్లు ఇతర అంశాలకు భూసేకరణ చేయాల్సి వస్తూనే ఉంటుందని, భూసేకరణ చేసేటప్పుడు అనుసరించాల్సిన విధి విధానాలు అమలు సరిగ్గా ఏవిధంగా అమలు చేయాలి అనేది ఎంతో అనుభవం ఉన్న రిటైర్డు అధికారి మనోహర్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. పిలిచిన వెంటనే సమయం కేటాయించి తన అమూల్యమైన అనుభవాన్ని సలహాలు సూచనలు ఇచ్చినందుకు కలెక్టర్ ధన్యవాదాలు చెప్పారు. మనోహర్ ను శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇళ్లు కూలిన బాధితులకు చెక్కులు పంపిణీ చేసిన - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.

### - అమనగల్ తహసీల్దార్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి .

కల్వకుర్తి అమనగల్ సెప్టెంబర్ 11 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి నియోజకవర్గంలోని అమనగల్ మండలం పరిధిలోని ఇటీవల కురిసిన వర్షాలకు ఇళ్లు కూలి నష్టపోయిన బాధితులకు అమనగల్ మండల తహసీల్దార్ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ లలిత తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.ఇళ్లు బాగా దెబ్బతిన్న మంగళపల్లి. పోలేపల్లి.అమనగల్లు మున్సిపాలిటీ గ్రామాలకు చెందిన నగిళ్ళ అంజమ్మ,చెర్క్ అమృత,కాసోజు. అంజయ్య,గుర్రం.బుచ్చయ్య, గుమ్మల.రాములమ్మ,5 మంది బాధితులకు ఒక్కొక్కరికి రూ.3,200/-ల చెక్కులను అందజేశారు,ఈ కార్యక్రమంలో అధికారులు, మున్సిపాలిటీ



కౌన్సిలర్,మండల మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు,కె.ఎన్.ఆర్ యూవసేన నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణం లో భారీ వర్షాలకు నీళ్లు నిల్వడం తో దెబ్బతిన్న రోడ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి పట్టణం సెప్టెంబర్ 11 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణ సమీపంలోని 16వ వార్డులోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీళ్లు నిల్వయ్ దెబ్బతిని ఎల్లికల్ రోడ్ కల్వకుర్తి వయ ఎలికల్ నుండి ఉల్పర ప్రధాన రహదారి వాహనదారుల రాకపోకలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఈ ప్రధాన సమస్యను దృష్టిలో ఉంచుకొని దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మునిసిపల్ కమిషనర్ షేక్ మొహమ్మద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,సీఐ నాగార్జున , ఎస్.ఐ మాధవ్ రెడ్డి ,కౌన్సిలర్ లు రామ్ రెడ్డి,ఎజస్, గోరటి శ్రీనివాసులు, బాలు, హన్మనాయక్,నాయకులు సంతు యాదవ్, రమాకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్ తదితరులు ఉన్నారు.



## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

### - ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉంది,మీ ప్రతి కష్టాన్ని నా కష్టంగా భావిస్తా
### - ఎల్లంపల్లి నిర్వాసితులకు పరిహారాన్ని మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి గారికి,ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాం..
### - 10 సంవత్సరాలు నిర్వాసితుల గురించి పట్టించుకోని ప్రతిపక్షాలు ఇప్పుడు మా పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయి..



వెల్గటూర్ సెప్టెంబర్ 11( నిజం చెపుతాం )వెల్గటూర్ మండలానికి చెందిన 45,05,220 లక్షల రూపాయల విలువ గల 45 చెక్కులను మరియు ఎండపెల్లి మండలానికి చెందిన 31,03,596 లక్షల రూపాయల విలువ గల 31 చెక్కులను అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం రోజున వెల్గటూర్ ఎంపీడీవో కార్యాలయంలో పంపిణీ చేశారు అనంతరం వెల్గటూర్ మండలం ముక్కట్రావు పేటకు చెందిన ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు సంబంధించి ప్రభుత్వం నుండి మంజూరు అయిన 52 లక్షల విలువ గల 24 పరిహార చెక్కులను జిల్లా %=ణూ% గారితో కలిసి లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందుకున్న ప్రతి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని,శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులైన ముక్కట్రావు పేట గ్రామనికి చెందిన 24 మంది కుటుంబాలకు ప్రభుత్వం నుండి మంజూరు అయినా పరిహారం చెక్కులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని,పరిహారం అందని వారు ఎటువంటి బాధ పడాల్సిన అవసరం లేదనీ మిగిలిన వారికి కూడా త్వరలోనే పరిహారం అదే విధంగా చర్యలు తీసుకుంటామని,అదే విధంగా చేగ్యం గ్రామానికి చెందిన 126 భూ నిర్వాసితుల కుటుంబాలకు చెందిన 18 కోట్ల రూపాయలను కూడా మంజూరు చేయాలనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి,మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి అట్టి డబ్బులను కూడా మంజూరు చేయించడం జరిగిందని,వాటిని కూడా త్వరలోనే నిర్వాసితులకు పంపిణీ చేస్తామని,ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,మీ ప్రతి కష్టాన్ని నా కష్టంగా భావించడం జరుగుతుందని,10 సంవత్సరాలు ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వాసితుల గురించి పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు పని కట్టుకుని మాపైన బురద జల్లే ప్రయత్నం చేయడం జరుగుతుందని, ప్రజలు వారి మాటలపై అప్రమత్తంగా ఉండాలని,నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని,మి ప్రతి కష్టం ముందు నేను నిలబడి ఉంటానని,ఎవరికి ఎటువంటి అవసరం ఉన్న నన్ను నేరుగా కలవవచ్చని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి,యూత్ అధ్యక్షులు పూదారి రమేష్,మెరుగు మురళి,సందీప్ రెడ్డి, మెరుగు నరేష్, గంద్ర శ్రీకాంత్ రావు,కూసా లక్ష్మణ్, గుమ్మల వెంకటేష్,గెల్లు శ్రీను, బందెల ఉదయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మేడిగడ్డ కత్వా బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



కల్వకుర్తి అమనగల్ సెప్టెంబర్ 11 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ): అమనగల్ మండలం పరోధిలోని మేడిగడ్డ తాండ,శంకర్ కొండ తాండ గ్రామ పంచాయతీల మధ్య నిర్మిస్తున్న కత్వా వాగు బ్రిడ్జి నిర్మాణ పనులను కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అమనగల్ మండలం పంచాయతీ రాజ్ ఏ.ఈ అభిషేక్ గ్రామ ప్రజలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ కత్వా వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మండల అధికారులకు ఆదేశించారు.అనంతరం ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా వెళ్ళటానికి రహదారి పై మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్,సేవదలం నాయకుడు బాబా,మల్లేష్ నాయక్,సిద్దు నాయక్,దేవేందర్,హరిలాల్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం చేగువేరా శాఖ కార్యదర్శిగా మహేష్ ఎన్నిక



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 11 భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సిపిఎం) చేగువేరా శాకా సమావేశం బుధవారం వనపర్తి సిపిఎం జిల్లా కార్యాలయంలో శాఖ సభ్యులు బాబు అధ్యక్షతన మహాసభ నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ గారు పాల్గొన్నారు. శాఖ సభ్యుల అభిప్రాయం మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బర్ గారు ఏకగ్రీవంగా చేగువేరా శాఖ కార్యదర్శిగా గడ్డికోపుల్ల మహేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన శాఖ కార్యదర్శి గడ్డికోపుల్ల మహేష్ మాట్లాడుతూ.... సిపిఎం పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు సముచిత స్థానం ఎప్పుడూ ఉంటుందని చెప్పడానికి నేనే ఒక నిదర్శనమనం ప్రజా సమస్యల పైన ఎన్నో పోరాటాలు చేసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తామని వారు అన్నారు శాఖ మహాసభలో పాల్గొన్న సిపిఎం నాయకులు,రాజశేఖర్. రాము.బాబు వినయ్ ,గోపాలదేవేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు

## ఆలోచన మంచిదే.. అమలుపైనే అనుమానాలు...?

పీఎస్‌యుల వద్ద నిరుపయోగంగా ఉన్న ఆస్తుల విషయానికి వస్తే కేంద్రమంత్రులు నిర్వ హ స్తున్న పోర్టుపోలియోల వద్ద ప్రభుత్వరంగానికి చెందిన సంస్థల వద్ద అదనపు భూములు విరివిగా ఉన్నాయి. నిర్మల సీతారామన్ తన ప్రసంగంలో పీఎస్‌యు రంగానికి చెందిన భూములను నేరుగా విక్రయించడమో లేదా రాయితీల ద్వారా విక్రయించ డమో చేస్తామని చెప్పారు. ఈ ఆస్తుల విక్రయానికి స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పీవీ)ని ఏర్పాటు చేస్తా మని ప్రతిపాదించారు. ఈ ఆస్తులను విక్రయించ డానికి ప్రత్యేక కంపెనీని ఏర్పాటు చేసి ఆస్తుల విక్రయం చేపడతామని నిర్మల తెలియజేశారు. నిర్ణ యించిన గడువు లోగానే నష్టాల్లో కూరుకుపోయిన పీఎస్‌యు కంపెనీలు లేదా మూతపడిన కంపెనీల ఆస్తులు విక్రయిస్తామ ని చెప్పారు. దీనికి కొత్తగా రివైజ్డ్ మెకనిజమ్ ప్రవేశ పెట్టి వీలైనంత త్వరగా ఈ ఆస్తులను విక్రయానికి పెడతామన్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఈ ఆర్థిక సంవత్సరం రెవెన్యూను పెంచుకోవానికి ప్రభుత్వరంగ సంస్థల (పీఎస్‌యు) వద్ద ఉన్న మిగులు భూములను విక్రయించి రెవెన్యూ పెంచు కుంటామని చెప్పారు. ప్రతి ఆర్థిక సంవత్స రం బడ్జెట్‌లో ఆర్థికమంత్రులు ఖాయిలా పడ్డ పీఎస్‌యు కంపెనీల ఆస్తులను విక్రయించి రెవెన్యూ పెంచుకుంటామని చెబుతూ వచ్చారు. అయితే అను కున్న లక్ష్యాన్ని మాత్రం ఇప్పటి వరకు ఏ ఆర్థిక మంత్రి చేరలేదు. ఆస్తుల విక్రయం కొత్త కాదు : ప్రభుత్వం వద్ద ఉన్న అదనపు భూములను లేదా నిరుపయోగంగా ఉన్న ఆస్తులను విక్రయించి సొమ్ము చేసుకోవడం అనే ఆలోచన కొత్తదేమీ కాదు. ఈ అంశంపై పలు వేదికల పై ఇప్పటికే మేధావులు లేదా ఆర్థికవేత్తలు తమ తమ అభిప్రాయలు స్పష్టం చేశారు. పీఎస్‌యు ఆస్తుల విక్ర యానికి పలువురు మేధావులు మొగ్గ చూపారు. ప్రభుత్వ భూములు, ఆస్తుల విక్రయించడంలోనూ పలు సవాళ్లు ఎదుర్కొవాల్సి ఉంటుంది. అయితే నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో చెప్పినట్లు స్పెషల్ పర్పస్ వెహికిల్ (ఎస్‌పీవీ) అంటే ఏమిటి?ల్యాండ్ బ్యాంకుకు దీనికి వ్యత్యాసం ఏమిటి? ప్రభు త్వరంగానికి చెందిన సంస్థల భూముల అమ్మకాలపై ఎలాంటి గైడెన్స్ ఉంటుంది? వ్యూహాత్మక పెట్టుబడు ల ఉపసంహరణ ఎప్పుడు ఉంటుంది? ఇదంతా ఒక ఎత్తయితే ఆ భూములకు సరైన విలువ కట్టే వ్యవస్థ ఉంటుందా అనే అనుమానాలు మేధావులు, ఆర్థిక వేత్తలు వ్యక్తం చేస్తున్నారు.పీఎస్‌యు ఆస్తులను విక్రయించడానికి ఆర్థిక మం త్రిత్వశాఖ ఎస్‌పీవీని ఏర్పాటు చేసింది. దీనిపై డిపార్టు మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్ మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనే జ్‌మెంట్ (దీపం) కార్యదర్శి తుషిన్‌కాంత పాండే తన అభిప్రాయాలను వెల్లడిస్తూ.. ల్యాండ్ బ్యాంక్ కంటే ఎస్‌పీవీ మెరుగైందని.. ఈ బ్యాంకు పోర్టల్‌లా పని చేస్తుందని వివరించారు. ప్రముఖ ఆర్థికవేత్త నీతిఆయోగ్ మాజీ వైస్ చైర్మన్ అరవింద్ పన గారియా విషయానికి వస్తే ఆయన కూడా ప్రభు త్వం వద్ద అదనంగా ఉన్న ఆస్తులను విక్ర యించి సొమ్ము చేసుకోవాలని సూచిస్తుంటారు. గతంలో గనులు, స్పెక్ట్రమ్ ఎలా వేలం వేశామో ప్రభుత్వ భూములను కూడా అలానే వేలం వేస్తే చాలని ఆయన సూచించా రు. ఇక భూముల విక్రయం విషయానికి వస్తే ప్రభుత్వరంగానికి చెందిన కంపెనీల భూములు విక్ర యించడం కొంచెం సంక్లిష్టమే. ఈ కంపెనీల చేతిలో పెద్దమొత్తంలో భూములున్నాయి. చాలా వరకు ఈ కంపెనీలు నష్టాల్లో కూరుకుపోవడం వల్ల మూత పడ్డాయి. ఈ కంపెనీలను కొనుగోలు చేయడానికి ఏ కొనుగోలుదారు ఇప్పటి వరకు ముందుకు రాలేదు. ఈ కంపెనీలు కొనుగోలు చేయాలంటే ఆ విలువైన భూములను చూసి కొనుగోలు చేయాల్సిందే.అసలు సమస్య ఇక్కడే%ొ% : మూతపడ్డ ప్రభుత్వ రంగానికి చెందిన ఆస్తులు లేదా భూములు విక్రయిం చాలంటే చాలా కష్టం. దీనికి కూడా ఒక తరుణోపా యం చెప్పారు పనగారియా. ఆయన ఇస్తున్న సలహా ఏమిటంటే ప్రభుత్వ రంగానికి చెందిన కంపెనీల భూములను విక్రయించాలంటే ముందుగా ప్రభు త్వం నిర్వచహస్తున్న ల్యాండ్ బ్యాంక్‌లకు ఈ భూము లను బదిలీచేయడం. ఈ భూములు ల్యాండ్ బ్యాంకు కు తరలిస్తే.. పీఎస్‌యు లేదా ప్రభుత్వ రంగానికి చెందిన కంపెనీ చేతిలో ఎలాంటి ఆస్తి ఉండదు. కాబట్టి ఈ కంపెనీని మూసివేడయం చాలా సులభ మని పనగారియా చెప్పారు. అలాగే లాభాలను ఆర్జి స్తున్నపీఎస్‌యూల చేతిలో కూడా పెద్ద మొత్తంలో మిగులు భూములున్నాయి. పలుదఫాలుగా ప్రభుత్వం ఈ కంపెనీలకు భూములు కేటాయించ డంతో పెద్దమొత్తంలో ఈ కంపెనీల వద్ద భూములు పేరుకు పోయాయి. అయితే పీఎస్‌యు కంపెనీని ప్రైవేటైజేషన్ చేస్తే.. అదనపు భూములు విలువను కావాలని తగ్గించి చూపే అవకాశాలు ఉన్నాయి